నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
సోమవారం
17-6-2024
పేజీలు 6
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం




## ప్రశాంతంగా యుపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష

-కృష్ణా, గాయిత్రీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున -పరీక్షకు హాజరైన 4,677 మంది అభ్యర్థులు





2 లో

## పచ్చని రుషికొండను జగన్ బోడి గుండు చేసేశారు

రుషికొండ ప్యాలెస్‌ను సందర్శించిన గంటా



2 లో

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా 'పల్లా'

ఉత్తర్వులిచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** విశాఖకు మరో గౌరవం దక్కింది. మొన్నటి ఎన్నికల్లో ఏపీలోనే అత్యధిక మెజార్టీ సాధించిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును టీడీపీ ఏపీ అధ్యక్షుడిగా నియమితుల య్యారు. ఈ మేరకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖ పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడిగా సమర్థంగా పని చేసిన ఆయన ఈ బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని బాబు ఆకాంక్షించారు. గతంలో ఈ పదవి చేపట్టిన అచ్చెన్న కూడా అనేక సవాళ్ల మధ్య అద్భుతంగా పని చేశారని గుర్తు చేశారు.

## మంత్రి కొండపల్లికి అభినందనల వెల్లువ

జిల్లా పరిస్థితిని వివరించిన కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, జూన్ 16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్‌ఆర్‌ఐ సాధికారత, సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, మంత్రి పదవిని చేపట్టి జిల్లాకు తొలిసారి వచ్చిన సందర్భంగా అభినందనలు వెల్లువెత్తాయి. ఆయనకు జిల్లాలో ఆదివారం ఘన స్వాగతం పలికా రు. జిల్లా పరిషత్ అతిథిగృ హంలో ఉన్నతాధికా రులు, జిల్లా అధికారులు, సిబ్బంది, నాయకులు పూలమాల లు, పుష్పగుచ్ఛాలతో అభినంద నలు తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, మంత్రి శ్రీనివా స్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టుల స్థితిగతులు, అమలు జరుగుతున్న పథకాలు తదితర అంశాలను మంత్రికి కలెక్టర్ వివరించారు. జాయింట్ కలెక్ట ర్ కె.కార్తీక్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, ఆర్‌డిఓ ఎంవి సూర్యక ళ, జిల్లా సమాచార పౌర సంబం ధాల శాఖాధికారి డి.రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, డిఆర్‌డిఏ అధికారులు, సిబ్బంది, పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

### కేక్ కట్ చేసిన మంత్రి శ్రీనివాస్

డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో జెడ్‌పి అతిథిగృహంలో సెర్ప్ ఉద్యోగులు నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కేక్ కట్‌చేశారు. డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, ఏపిడి సావిత్రి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, సెర్ప్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు ఆదియ్య, డిపిఎంలు, ఏపిఎంలు, సిసిలు, అడ్మిన్ అసిస్టెంట్లు, విఓఏలు ఇతర సిబ్బంది మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు.

## రేవుపోలవరం బ్రిడ్జిని పరిశీలించిన ఎంపీ సిఎం రమేష్

గత ప్రభుత్వంలో పూర్తి చేయకపోవడంపై విస్మయం



**పాయకరావుపేట, జూన్ 16, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్ల మండలం జల్లూరు గ్రామం వద్ద ఉన్న నర్సీపట్నం - రేవు పోలవరం రోడ్డు మధ్య ఉన్న బ్రిడ్జిని అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ స్థానిక అధికారులు, బ్రిడ్జ్ కాంట్రాక్టర్, స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన బ్రిడ్జి నిర్మాణం తదితర విషయాలగురించి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా తిరుమల కన్స్ట్రక్షన్ కి చెందిన బ్రిడ్జి కాంట్రాక్టర్ ,బ్రిడ్జ నిర్మాణం కోసం తాము ఖర్చుపెట్టిన మొత్తం బిల్లు గురించి,గత ప్రభుత్వం చుట్టూ ఐదేళ్లుగా ప్రదక్షిణలు చేసినా,తమకు రావలసిన 62 లక్షల రూపాయలు నేటికీ చెల్లించలేదని అందుకే బ్రిడ్జి నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని వివరించారు.సీఎం రమేష్ మాట్లాడుతూ పూర్వ బకాయిల గురించి ఆలోచించకుండా తక్షణమే పనులు ప్రారంభించాలని, గత బకాయిలతోపాటు ఇప్పుడు ఖర్చు చేయబోయే మొత్తాన్ని ఎంపీ గ్రాంట్ ద్వారా పూర్తిస్థాయిలో అందజేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ఒకవేళ కుదరని పరిస్థితిలో తన పరిధిలో వుండే సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అయినా సరే చెల్లించే బాధ్యత తీసుకుంటానని,అది కూడా కుదరని పక్షంలో తన స్వంత నిధులను చెల్లిస్తానని కాంట్రాక్టర్ కు హామీ ఇచ్చారు. సోమవారం నుండి పనులు ప్రారంరం భించి, నెల రోజుల సమయంలో బ్రిడ్జి ని పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.రెండు ప్రధానమైన నగరాలను కలిపే ఈ రహదారిలో ఇంతటి ముఖ్యమైన బ్రిడ్జ్ ను కుడా పూర్తి చేయలేని పరిస్థితిలో గత వైసీపీ ప్రభుత్వం ఉందని అన్నారు.ఈ బ్రిడ్జి మిగతా 2లో

## వైసీపీ ఎమ్మెల్యేలకు నో ఛాన్స్

-వారిని టీడీపీలో చేర్చుకునేదే లేదు

-తెగేసి చెప్పేసిన విశాఖ టీడీపీ ఎమ్మెల్యే గణబాబు



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** వైసీపీ ఎమ్మెల్యేలు కొందరు తమతో టచ్‌లో ఉన్న మాట వాస్తవమే నని, అయితే వారిని తమ పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని విశాఖ పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గణబాబు స్పష్టం చేశారు. ఆయన నగరంలోని రాంనగర్‌లో ఆదివారం ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మీడియా తో మాట్లా డారు. ఆంధ్రా ప్రజలు అద్భుత మైన పాలన చూస్తారని, తమది మాటల ప్రభుత్వం కాదన్నారు. చేతల ద్వారా చూపించేది కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బడా పారిశ్రామికవేత్తలు క్యూ కడతారన్నారు. దేశంలోనే విశాఖ 9వ సంపన్న నగరం అని, విశాఖ పర్యాటకంగానూ, అభివృద్ధి పరంగానూ మరో మైలురాయికి చేరుకుంటుందని గణబాబు మిగతా 2లో

## జిల్లా అభివృద్ధిలో అధికారులు కీలక పాత్ర పోషించాలి

రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత







**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 16, మేజర్‌న్యూస్:** అధికారులు ప్రజలకు మేలు జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో రాష్ట్రంలో శాంతిభద్రతలను మెరుగుపరచి ప్రజలకు మంచి పరిపాలనను ఈ ప్రభుత్వం అందించడం జరుగుతుందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అదృశ్యం కేసులపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు తగిన న్యాయం చేస్తామని చెప్పారు. గ్రామాలలో సమస్యలు ముఖ్యంగా పంచాయతీరాజ్ , రోడ్లు మరియు భవనాలు, ఇరిగేషన్ శాఖలో ఉన్నాయని వాటిని పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ విధి విధానాలకు అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించవలసినదిగా మంత్రి కోరారు. ముందుగా రాష్ట్ర హోం శాఖ మంత్రిగా నియమితులైన వంగలపూడి అనితను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ కేవీ మురళి కృష్ణ, జిల్లా అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో పలు శాఖల అధికారులు, వివిధ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భీమిలికి లక్ష్మణ రేఖగా ఉంటా

విజయోత్సవ సభలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, జూన్ 16: "భీమిలి అభివృద్ధి కే కాదు. నా వాళ్లకు ఏ సమస్య వచ్చినా లక్ష్మణ రేఖ లా నిలబడతా" అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత విజయోత్సవ సభను భీమిలి మండలం అన్నవరం గ్రామం నుంచి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ తాను ముందు నుంచి అడుగుతున్న విధంగా రాష్ట్రం మొత్తం రీ సౌండ్ ఇచ్చేలా 92,401 ఓట్ల మెజారిటీ ఇచ్చిన భీమిలి ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. తిరుగులేని విజయాన్ని భీమిలి ప్రజలకు అంకితం చేస్తున్నానని మిగతా 2లో

## జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తా

-సెర్ప్ ద్వారా మహిళ ల అభివృద్ధి కి కృషి చేస్తా -రాష్ట్ర ఎం.ఎస్.ఎస్.ఈ సెర్ప్, ఎన్. ఆర్.ఐ అభ్యున్నతి సంబంధాలు శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం బ్యూరో, జూన్ 16, మేజర్‌న్యూస్:** జిల్లా అభివృద్ధికి అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని రాష్ట్ర ఎస్.ఎస్.ఎం.ఈ సెర్ప్ ఎన్. ఆర్.ఐ అభ్యున్నతి సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.ఆదివారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూయువ నాయక త్వంకి జగపతినగరం నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు అందించారన్నారు. మార్పు కావాలి అని ప్రజలు బలంగా కోరుకున్నారన్నారు. అలాంటి ప్రజలుకు సేవ చేసుకునే అదృష్టం నాకు ఇచ్చారన్నారు. చంద్రబాబు లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. నాపై ఉన్న బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తానన్నారు. ప్రజలు ఎవరైనా నేరుగా వచ్చి నాకు సమస్యలు చెప్పవచ్చునన్నారు.ా అందరం కలిసి జిల్లా అభివృద్ధి చేయడానికి ముందుకు నడుదామని చెప్పారు. చిన్న తరహా పరిశ్రమలు అభివృద్ధి కి, సెర్ప్ ద్వారా మహిళలుకి అండగా ఉంటూ, ఎన్. ఆర్.ఐ. రిలేషన్స్ రాష్ట్రానికి ఉపయోగపడేలా కూడా పెంపొందిస్తాన్నారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ మినిస్టర్ శ్రీనివాస్ కి అభినందనలు తెలుపుతున్నామన్నారు. జిల్లాలో మంత్రిగా అభివృద్ధి చేస్తారు అని ఆశిస్తున్నామన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామిలు మేరకు ఐదు సంతకాలు చేశారన్నారు. కలిసికట్టు గా కూటమి అభివృద్ధి వైపు అడుగులు వేస్తామన్నారు. విజన్ 2040 పూర్తిచేసే విధంగా కృషి చేస్తామన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయిన మాట్లాడుతూ కూటమి ఆధ్వర్యంలో కొండపల్లి శ్రీనివాస్ అన్ని రంగాల్లో మిగతా 2లో

## విశాఖలో హోంమంత్రి అనిత

స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** విశాఖలో హోం మంత్రి అనిత ఆదివారం బిజీ బిజీగా గడిపారు. అనకాపల్లి నుంచి విశాఖ చేరుకున్న ఆమెకు టీడీపీ నేతలు, జిల్లా అధికారులు సాదర స్వాగతం పలికారు. తొలుత ఆమె మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గంటా తనయుడు రవితేజ ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంత రం ఆమె నగరంలోని టీడీపీ కార్యాలయానికి విచ్చేయగా, పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ అనితకు ఆహ్వానం పలికి అనం తరం ఘనంగా సత్కరించారు.



# హక్కుల ఉల్లంఘనపై కౌన్సిల్ ప్రతినిధులు దృష్టి పెట్టాలి

## దామోదరం సంజీవయ్య నేషనల్‌లా యూనివర్సిటీ ప్రథమ ఉపకులపతి ప్రొఫెసర్ వై సత్యనారాయణ




**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** గ్రామాలలో కుల వివక్ష, మహిళల పట్ల వివక్ష , సామాజిక లింగ వివక్ష అంశాలలో హక్కుల రక్షణ దారులు దృష్టి పెట్టాలని దామోదరం సంజీవయ్య నేషనల్ యూనివర్సిటీ ప్రథమ ఉపకులపతి ప్రొఫెసర్ వై సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ అధ్యక్షతన మానవ హక్కుల పై రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికీ గ్రామాలలో హక్కుల ఉల్లంఘన జరుగుతుందని, సమాన న్యాయం జరిగినప్పుడే హక్కులు పరిరక్షించబడతాయని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన కౌన్సిల్ కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ తమ సభ్యులంతా చట్టాల పట్ల హక్కుల పట్ల అవగాహన కల్పించుకుని సమాజంలో ఉల్లంఘనలను గుర్తిస్తూ జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఎప్పటికప్పుడు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మానవ హక్కుల పత్రిక ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ఎస్ దివాకర్ , వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి, విశాఖ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ తదితరులు షార్ట్ ఫిలిమ్స్ తిలకించి సమీక్ష చేశారు. ప్రదర్శించిన మూడు షార్ట్ ఫిలిమ్స్ జాతీయ హ్యూమన్ రైట్స్ కమిషన్ బహుమతులు పొందాయని తెలిపారు. కార్యక్రమానికి కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు ఎస్వీ రమణ స్వాగత ఉపన్యాసం చేయగా, డాక్టర్ వాసిని వందన సమర్పణ చేశారు కార్యక్రమంలో కౌన్సిల్ ప్రతినిధులు వివిన్ మూర్తి,సాగర్ అప్పారావు, అబ్దుల్, రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# పచ్చని రుషికొండను జగన్ బోడి గుండు చేసేశారు



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతి రాజధాని అని అధికారంలోకి వచ్చాక విశాఖలో రాజధాని, అదే విధంగా మూడు రాజధానులు అని జగన్ యు టర్న్ తీసుకున్నారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం ఆయన ఋషి కొండపై జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో రాజధాని వద్దు అని భీమిలి నియోజకవర్గంలో అత్యంత భారీ మెజారిటీతో తనను గెలిపించి జగన్ కు బుద్ధి చెప్పారని తెలిపారు. కూటమి అధికారంలోకి రావడంతో ఎన్నో ఏళ్ల గా ఉన్న ఋషి కొండ నిర్మాణాల ఉత్కంఠకు తెర లేపడం జరిగిందన్నారు. ఈ కట్టడాలపై ఏం జరుగుతుంది అని పరిశీలించడానికి వెళ్లిన నేతలపై అక్రమ కేసులు పెట్టారన్నారు. పర్యావరణాన్ని దెబ్బతీసి, పచ్చటి టూరిజం రిసార్ట్ ను అన్యాయంగా కూల్చివేసి, విలాసవంతంగా కట్టడాలను కట్టారని మండి పడ్డారు. వైసిపి వచ్చిన నాటి నుండి రుషికొండ నిర్మాణాలపై అన్ని వివాదాలే అని, పచ్చటి కొండను గుండు చేశారని ఆరోపించారు. ముందు టూరిజం, కొంతకాలం రిసార్ట్స్ అని, మరి కొంతకాలం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం అన్నారని ఎద్దేవా చేశారు. అనుమతులు లేవని ప్రజవేధిక కూల్చారని, ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఒక ప్రభుత్వ ఆస్తిని వైసిపి ప్రభుత్వం కూల్చివేసిందన్నారు. ఎంతో ముచ్చట పడి జగన్ కట్టుకున్నా, చివరికి ప్రజలు సరైన తీర్పు ఇచ్చారన్నారు. వైసీపీ మునిపోతున్న పడవ అని గతంలోనే చెప్పానని, ఇప్పుడు అది మునిగిపోయిన పడవ అని కామెంట్ చేశారు. మూరుడు రాజు ఐతే ఎలా ఉంటుందో రాష్ట్రంలో అందరం చూశారన్నారు.

గతంలో 70 శాతం వరకు పోలవరం పూర్తి చేస్తే, ఈ 5 సంవత్సరాలలో ఒక్క శాతం కూడా కట్టలేదన్నారు. 9.8 ఎకరాలలో నిర్మాణాలు నిర్మించారని, మొత్తం 7 బ్లాక్ లు, విజయనగర 3 బ్లాక్, కళింగ, గజపతి, వెంగి లో రెండు బ్లాక్ లు ఉన్నాయని వెల్లడించారు. గతంలో ఉన్న రిసార్ట్ ను తొలగించి, గ్రావెల్ ఇతర వాటికి వైసిపి ప్రభుత్వం రూ.95 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. చివరకు చంద్రబాబు, పవన్ ను కూడా ఇక్కడికి రాకుండా అడ్డుకున్నారన్నారు. నిర్మాణాలపై కోర్టులు కూడా కమిటీ ఏర్పాటు చేస్తే, ఆ కమిటీలు కూడా ఇక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి అంటూ నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. 500 కోట్లు పెట్టి ఈ నిర్మాణాలు నిర్మించారని, ఈ భవనాన్ని ఏం చేయాలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తామని తెలిపారు. త్వరలోనే విశాఖకు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఉంటుందని వెల్లడించారు. జనసేన భీమిలి ఇన్చార్జి పంచకర్ల సందీప్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఎర్ర మట్టి దిబ్బలు పర్యటనకు వస్తె రాకుండా ఆపేశారన్నారు. దాదాపు 30 అడుగులు బారికేడ్లను పెట్టి లోపల అసలు ఏం జరుగుతుందో తెలియనివ్వకుండ చేశారని తెలిపారు. సమావేశంలో టిడిపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలి

## సీఎం చంద్రబాబుకు తోరం రాజా వినతి



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఏపీలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర పరిశ్రమ కార్మికులు సమాఖ్య అధ్యక్షులు తోరం రాజా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబును ఆయన మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. స్టూడియోలు, రికార్డింగ్, రీ రికార్డింగ్, డబ్బింగ్ స్టుడియోలు, ఎడిటింగ్ థియేటర్ల నిర్మాణం చేపట్టాలని, తద్వారా చలన చిత్ర పరిశ్రమ కార్మికులందరికీ జీవనోపాధి మెరుగు పడుతుందని, చలనచిత్ర పరిశ్రమకు రాజధాని కూడా నిర్ణయించాలని కోరారు. కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు యర్రంశెట్టి దుర్గా భవాని, జానపాటి విశ్వేశ్వరరావు, లంకె శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారని ఆ సమాఖ్య ప్రధాన కార్యదర్శి సలాది గణేశ అచ్చుత రామస్వామి ఓ ప్రకటనలో తెలిపారు.

# నిరుద్యోగులపై కేసులెత్తేయాలి

## హెూంమంత్రి అనితకు వినతినిచ్చిన హేమంత్




**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** నిరుద్యోగులపై గత ప్రభుత్వ హయాంలో నమోదు చేసిన కేసుల్ని ఎత్తేయాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్ డిమాండ్ చేశారు. కానిస్టేబుళ్ల రాత పరీక్షలో లోపాల్ని గుర్తించి గ్రేస్ మార్కులతో తదుపరి పరీక్షలకు అనుమతించాలని కోరారు. ఈ మేరకు ఆదివారం విశాఖ విచ్చేసిన హెూంమంత్రి అనితకు ఆయన వినతినందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 16వేల మంది హెూంగార్డులకు పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీతో పాటు వైద్య బీమా అందజేసి, జీతాలు పెంచాలన్నారు. ఆర్టీసీ తరహాలో ప్రభుత్వంలో వీరిని విలీనం చేయాలని, కోర్టు తీర్పు ప్రకారం కానిస్టేబుల్ పరీక్షలో వారికి రాయితీ కల్పించాలన్నారు. కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరిన తరువాత సుమారు 15ఏళ్ల వరకు పదోన్నతులు రావడం లేదని, నిబంధనల ప్రకారం వారికి అందాల్సిన లబ్ధి అందడం లేదని గుర్తు చేశారు. వీటన్నింటికీ అనిత సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చినట్టు హేమంత్ ఓ ప్రకటలో తెలిపారు.

# మంత్రి సత్యకుమార్‌తో రూపాకుల



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్‌ను ఏపీ బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా అమరావతిలోని రవికుమార్ కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సత్యకుమార్‌తో రవికుమార్ రాష్ట్రంలో జరుగుతున్న కొన్ని ముఖ్యమైన అంశాలు గురించి చర్చించారు.

# ప్రశాంతంగా యుపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష

**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా కేంద్రంగా ఆదివారం నిర్వహించిన యుపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా 26 కేంద్రాల్లో పరీక్ష జరగ్గా సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున పర్యవేక్షించారు. ఈ క్రమంలో కృష్ణా కాలేజి, ఎంవీపీ కాలనీలోని గాయిత్రీ కాలేజీల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. మొత్తం 9,735 మంది దరఖాస్తు చేసుకోగా ఆదివారం జరిగిన ప్రిలిమినరీ పరీక్షకు 4,677 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లా రెవెన్యూ అధికారి, లైజన్ అధికారులు, ఇతర అధికారులు పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# వైసీపీ ఎమ్మెల్యేలకు నో ఛాన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కార్య నిర్వాహక, న్యాయ రాజధానంటూ కాల యాపన చేసిందని విమర్శించారు. విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# రేవుపోలవరం బ్రిడ్జిని పరిశీలించిన ఎంపీ సిఎం రమేష్

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి కాకపోవడం కారణంగా నిత్యం కొన్ని వందల మంది ప్రజల అవస్థలు పడుతున్నారని,వర్షాకాలంలో వరాహనది పొంగడం ద్వారా కూడా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారని తెలిసిందని అన్నారు.గత ప్రభుత్వం లో స్థానిక శాసనసభ్యుడు నిత్యం ఈ రోడ్డు మీదుగా ప్రయాణం చేసినా కనీసం పట్టించుకోలేని పరిస్థితిలో ఉండటం నిజంగా సిగ్గుచేటని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా అభివృద్ధి జరుగుతుంది అని ఆశిస్తున్నామన్నారు. చంద్రబాబు నాయకత్వం లో అన్ని పనులు సమర్ధవంతంగా జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మి వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆల్తి బంగారు బాబు, మండల పార్టీ అధ్యక్షుడు బొద్దుల నరసింగ రావు, ప్రధాన కార్యదర్శి గంటా పొలినాయుడు తదితరులు పాల్గొన్నారు

# వంశీకృష్ణకు ముస్లింల అభినందన

**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్** విశాఖ దక్షిణ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో పాటు భారీ ఓట్ల శాతం సాధించిన వంశీకృష్ణ శ్రీనివాస్‌కు ఆ నియోజకవర్గ మైనార్టీ క్రియాశీలక స్వచ్ఛంద కార్యకర్తలు అభినందలు తెలిపారు. భవిష్యత్తులో వంశీ జనసేన పార్టీ తరపున వివిధ సామాజిక కార్యక్రమాల్ని కొనసాగించాలని, అంకితభావంతో సేవ చేయాలని వారంతా ఆకాంక్షించారు. అందుకు ఆ అల్లా వంశీని ఆశీర్వదించాలని కోరుకున్నారు. వంశీకి తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని కార్యకర్తలు అబ్దుల్ సలామ్, షేక్ హబీబ్, ఇషాక్ హీరా, ముజీబ్ ఖాన్ పఠాన్, అబ్దుల్ హమీద్ తదితరులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# కేపీ అగ్రహారంలో 20వ తేదీన మెగా రక్తదాన శిబిరం



**బుచ్చయ్యపేట, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండలంలో కేపీ అగ్రహారం గ్రామంలో నూకాలమ్మ గుడి దగ్గర ఈ నెల 20వ తేదీన మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నారు. ఈ శిబిరాన్ని చేగువేరా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కొండపాలెం, కేపీ అగ్రహారం, కొన్నెంపూడి, పి.భీమవరం, అయితంపూడి గ్రామాల యువకులు సహకారాలతో నిర్వచించునున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్లను స్థానిక కేపీ అగ్రహారం సర్పంచ్ గోపిశెట్టి శ్రీను, కొండపాలెం సర్పంచ్ ముచ్చకర్ల తాతీలు, తదితర గ్రామాల యువకులు చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. అనంతరం మీరు మాట్లాడుతూ ఈ శిబిరంలో యువత యువకులు అందరూ పాల్గొని రక్తదానం చేయాలని యువతని కోరారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల మన ఆరోగ్యం బాగుంటుంది. అదేవిధంగా ఎదుటి వారి ఆరోగ్యాన్ని కాపాడు గలుగుతామని తెలిపారు.

# భీమిలికి లక్ష్మణ రేఖగా ఉంటా

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. గత అయిదేళ్లుగా పార్టీ కార్యకర్తలు ఎన్ని కష్టాలు పడ్డారో తనకు తెలుసునని, మేం టిడిపి కార్యకర్తలమని కాలర్ ఎగరేసుకుని తిరగండని అన్నారు. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో గంటా రవితేజ, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, బీజేపీ భీమిలి ఇంచార్జీ రామానాయుడు, లక్ష్మణ్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు

# విశాఖలో ఘనంగా ప్రపంచ రక్తదాన దినోత్సవం

## రక్తదాతలకు జేసీ మయూర్ బహుమతులు



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ఆదివారం ఘనంగా వేడుకలు జరిగాయి. రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ వై.శివ నాగేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రక్తదాతలు, రక్తదాన శిబిరాల నిర్వాహకుల్ని ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ చేతుల మీదుగా రక్తదాతలకు బహుమతి ప్రదానం చేపట్టారు. అనంతరం జేసీ రక్తదానం యొక్క విశిష్టతను వర్ణించారు. అపోహలు వీడి రక్తదానానికి ముందుకు రావాలన్నారు. రెడ్ క్రాస్ ఫౌండర్ సర్ జీన్ హెన్రీ డ్యూనంట్‌తో పాటు తొలిసారిగా రక్త వర్గాల్ని కనుగొన్న కార్ల్ ల్యాండ్ స్టీనర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా-9 చైర్మన్ విక్రాంత్ హనుమంతు, ఏరియా%-%213 చైర్మన్ కొవ్వూరి గంగిరెడ్డి, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్స్, సెక్రటరీ, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్రాగడానికి గుక్కెడు నీళ్లు ఇవ్వండి

## శివనగర్, గాంధీనగర్ ప్రజల విజ్ఞప్తి



**నరసన్నపేట, జూన్ 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో ని శివనగర్‌కాలనీ వాసులు తీవ్ర త్రాగునీటి ఇబ్బందితో గత రెండున్నర సంవత్సరాలుగా కాలం వెళ్లబుచ్చుతున్నా రు. మంచినీటి సరఫరా శివారు ప్రాంతాలకు అందక ప్రజలు త్రాగునీటి కోసంచాలా ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్క రించి త్రాగునీరును అందివ్వాలని శివనగర్ కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. గాంధీనగర్ 4వ వీధి పరిసర ప్రాంతాలలో గత రెండు నెలల నుండి త్రాగునీటి సరఫరా అంతంత మాత్రమే, కుళాయిల ద్వారా నీటి సరఫరా చాలా తక్కువ మొత్తం లో చేస్తున్నారు. పంచాయతీ కుళాయిలు ఉ న్న ప్రాంతాలలో చిన్నపాటిధా ర ఉదయం సాయంత్రం ఒకటి రెండు బిందులు వచ్చి ఆగిపోతున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో త్రాగునీటి కష్టాలు అధికంగా ఉండడం పరి పాటిగా మారింది. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈవో స్పందించి త్రా గునీటి సమస్యను తీర్చేందుకు సహకరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పార్టీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ

**బుచ్చయ్యపేట, జూన్ 16, మేజర్‌న్యూస్:** రోలుగుంట మండలం జానకిరామపురానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు తామరాన రమణ అనారోగ్యంతో వైద్యం పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదివారం ఆయన స్వగ్రామకి వెళ్లి పరామర్శించారు. ఆయనతో పాటు రోలుగుంట ఎంపీపీ ఎన్నంశెట్టి శ్రీనివాస్, మండల వైసిపి పార్టీ అధ్యక్షులు అప్పలనాయుడు, మండలంలో ఉన్న తదితర నాయకులు పాల్గొని రమణ ను పరామర్శించారు.



# మర్రిపాలెం రైతుబజార్‌లో 'స్వచ్ఛభారత్'



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** మర్రిపాలెం రైతు బజార్‌లో ఆదివారం 'స్వచ్ఛ భారత్' నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతుబజార్ పరిసరాల్ని శుభ్రం చేయించారు. కార్యక్రమంలో రైతుబజార్ సిబ్బంది, రైతులు, డ్వాక్రా గ్రూపు సభ్యులు, ఇతర వాణిజ్య సంబంధ దుకాణదారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి ఘన స్వాగతం



**సారవకోట, జూన్ 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి సారవకోట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సాధారణ సర్వ సభ్య సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైనారు. శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి కు ఘన స్వాగతం పలికిన వివిధ శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు. అడ్డపనస తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు, ప్రజా ఆశీర్వదంతో, ఉమ్మడి కూటమి శాసన సభ్యులుగా ఎన్నికై మొదటిసరిగా సారవకోట మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి పూర్ణ కుంభ, మంగళ వాయిద్యాలు, పూలమాలలు, దృశ్యాలువతో ఘనస్వాగతం పలికిన రాష్ట్ర బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, మండల, కమిటీ సభ్యులు అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, సాదు కృష్ణ రావు, సురవరపు తిరుపతి రావు, పట్ట ఉమామహేశ్వర్ రావు మండల సర్పంచ్లు, ఎంపీటీసీలు, తెలుగుయువత సభ్యులు, మహిళకమిటీ సభ్యులు.

### పారాది క్రింద బ్రిడ్జి నుంచి

## నీరు రావడంతో ట్రాఫిక్ మళ్లింపు

### క్రొత్త బ్రిడ్జి నిర్మాణానికి నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



**బొబ్బిలి, జూన్ 16, మేజర్‌న్యూస్:** పారాది వద్ద ఉన్న వేగావతి నది పై నూతన బ్రిడ్జి నిర్మాణానికి బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు పారాది బ్రిడ్జ్ మరమ్మతులు కావడంతో, బ్రిడ్జి క్రింద నిర్మించిన తాత్కాలిక బ్రిడ్జ్, నదిలో నీటితో మునిగిపోవడంతో ట్రాఫిక్ ను దారి మళ్లిస్తున్నట్లు బొబ్బిలి డిఎస్పి పి. శ్రీనివాసరావు తెలియజేశారు.ఈ మేరకు రామభద్రపురం మీదుగా వచ్చే వాహనాలు రాజాం రోడ్డు వైపు మళ్లిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా, పార్వతీపురం మీదుగా వచ్చే వాహనాలను బలిజిపేట రోడ్డు నుండి గొల్లపల్లి,కారాడ మీదుగా దారి మళ్లిస్తున్నట్లు తెలియజేశారు. భారీ వాహనదారులు గాని, ఇతర ప్రయాణికులుగాని, పారాది బ్రిడ్జి వైపు వెళ్ళవద్దని పోలీసులు తెలియజేశారు.

## రాష్ట్ర మంత్రి సంధ్యారాణిని కలిసిన ఐటీడీఏ పీవో



**పార్వతీపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణిని మర్యాదపూర్వకంగా పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సి, విష్ణు చరణ్ ఆదివారం ఆమె క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ పరంగా గిరిజనుల అభివృద్ధి కోసం అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వ ధ్యేయం ప్రజల ఆకాంక్షలు నెరవేరే విధంగా ముందుకు పోదామని సూచించారు. అభివృద్ధి పథంలో నడపటానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని అధికారులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో లైన్స్ దె ప్రాధాన్యత స్థానం

### - సేవలు మరింత విస్తృత పరచాలి

### - ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆకాంక్ష



**పార్వతీపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** యావత్ భారత దేశంలో లైన్స్ క్లబ్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలు, సేవా తత్పరత పనులు అన్నివేళలా ప్రాధాన్యత సంతరించుకొని ప్రత్యేక గుర్తింపును పొందుతున్నాయని అందుకు ఆయా లైన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ప్రదర్శిస్తున్న చిత్తశుద్ధి కార్య దక్షత దానికి మించి సమాజం పట్ల ఉన్న సానుకూల దృక్పథమే ప్రధాన కారణమని పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం పట్టణంలోని లైన్స్ కళ్యాణ మండపంలో ఆ శాఖ నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా బి ఎన్ బి రావు, పసుమర్తి వెంకటప్రసాద్ లను ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ లైన్స్ తరపున మరిన్ని స్వచ్చంద సేవా కార్యక్రమాలు విస్తరింప చేయబడాలని అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. సమాజంలో ఆర్థిక స్థితిగతులు చితికి అనారోగ్యాలు పాలైన ఎంతోమందికి లైన్స్ సేవలు అందడం మూలంగా ఆయా కుటుంబాల్లో హర్షత్ రేఖలు వ్యక్తమవడం తెలిసిందేనని ఇప్పటికే రక్తదానం నేత్రదానం మెడికల్ క్యాంపులు చేపట్టడంతో జనబాహుల్యంలో స్థానాన్ని సంపాదించుకున్నారని ఇదే సేవా దృక్పథం ఎల్లవేళలా కొనసాగాలని అన్నారు. 54 వ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకం విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన బోర్డు పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉత్తరాంధ్ర జిల్లాలోనే రెండో పెద్దదైన పార్వతీపురం లైన్స్ క్లబ్ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రత్యేక స్థానాన్ని పొందేందుకు కృషి చేస్తామన్నారు. పార్వతిపురం క్లబ్బు అనుసంధానంగా గోల్డెన్ మహిళా క్లబ్ కూడా తమ కార్యకర్తలను చేపడుతుండడం అర్షించదగ్గ పరిణామం అని అన్నారు. క్లబ్ తరపున ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని దానితోపాటు క్లబ్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు నిరుపేదలకు మధ్యాహ్నం పూట భోజన సౌకర్యాన్ని అనునిత్యం కల్పించడం జరుగుతుందని గుర్తు చేశారు. కళ్యాణ మండపం విద్యా సంస్థ మినరల్ వాటర్ ప్లాంట్ వంటి సేవా దృక్పథ కార్యక్రమాలకు అనుసంధానంగా సముచిత ధరలకే పేదలకు అవకాశం ఉన్నవారికి అందుబాటులోనికి తీసుకువచ్చి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పూర్వ అధ్యక్ష కార్యదర్శులకు బోర్డు మెంబర్లకు క్లబ్ తరపున దుస్సాలవలతో సత్కరించి అభినందించారు. క్లబ్ తరపున ఎమ్మెల్యే విజయ్ చంద్రకు సముచిత రీతిన సత్కరించి గౌరవించడం కనిపించింది. కార్యక్రమంలో బోర్డ్ డైరెక్టర్ పెంటపాటి కిరణ్ కుమార్ యాందవ నిర్మల కుమారి దొగ మోహన్, బివిఎస్ నాయుడు , మహిళా క్లబ్ అధ్యక్షురాలు పట్నాల సాయి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కలాం నంద వెల్ఫేర్ సొసైటీ సేవలకు సత్కారం



**నరసన్నపేట, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విశాఖపట్నం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నరసన్నపేట మండలం బొరిగివలస గ్రామానికి చెందిన కలాం నంద వెల్ఫేర్ సొసైటీకి రక్తదానంపై చేసిన విశేష సేవలకు గాను విశాఖపట్నం కలెక్టర్ ద్వారా ప్రశంసా పత్రం అందజేసినట్లు సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పాగోటి రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ చేతుల మీదుగా సొసైటీ సభ్యులు గొల్లంగి ముఖలింగం, కోటిపల్లి జగదీష్, కుంచి నరేంద్ర, బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు పాగోటి రాంబాబు మాట్లాడుతూ అపోహల వీడి యువత చైతన్యంతో రక్తదానానికి ముందుకు రావాలని, నిరంతరం చేసే సురక్షితమైన రక్తదానం వల్ల దాతకు కూడా కొన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉంటాయన్నారు. అదేవిధంగా ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం అవసరమయ్యే తలసేమియా వ్యాధిపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉంటూ, భవిష్యత్తు తరాలకు ఈ వ్యాధి సంక్రమించకుండా వివాహానికి ముందు ప్రతి ఒక్కరూ హెచ్ బి ఏ2 టెస్ట్ చేయించుకోవాలని తెలిపారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేత సత్యవరం



**నరసన్నపేట/పోలాకి, జూన్ 16, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం తలసముద్రం గ్రామంలో నిర్వహించిన బావన శ్రీనివాసరావు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటు ఫైనల్ మ్యాచ్లో తలసముద్రం, సత్యవరం టీంలు తలపడగా సత్యవరం విజేతగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలాకి సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ హాజరయ్యి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

### -టోర్నమెంట్‌కు హాజరైన 56 టీములు

### -ఫైనల్‌లో తలసముద్రంపై సత్యవరం విజయం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక వికాసానికి తోడ్పడతాయని, మానసిక స్తైర్యాన్నిస్తాయని ఐకమత్యంతో కలిసి జీవించే స్వభావాన్ని అందిస్తాయని, ప్రతి క్రీడాకారుడు జట్టు ప్రయోజనాలు నాశించి స్ఫూర్తితో రాణిస్తారని ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. ఉమ్మడి ప్రయోజనాలకు ప్రేరణ కలిగిస్తాయని క్రీడల్లో రాణించడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఫిట్నెస్ కలిగి ఉంటారని, టీమ్గా వెళ్లి గెలవడం వల్ల టీం మొత్తం అందరికీ మంచి కమ్యూనికేషన్ కలిగి ఉంటుందని ఎస్సై క్రీడాకారులను ఉత్తేజపరిచారు .జూన్ ఏడో తేదీన ప్రారంభమైనఈ టోర్నమెంట్లో జిల్లాస్థాయిలో 56 టీంలు పాల్గొనగా విజయం సత్యవరం టీంకు వరించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన తలసముద్రం టీం నిర్ణీత 10 ఓవర్లకు 59 పరుగులు చేసి ఆలౌట్ కాగా, సత్యవరం టీం తొమ్మిది ఓవర్లో 60 పరుగులు చేసి విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తలసముద్రం గ్రామ నాయకులు,క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఈఓపిఆర్‌డి నిర్లక్ష్యం.. గ్రామాల్లో అపరిశుభ్రం

### రోగాల బారిన పడుతున్న ప్రజలు.. దృష్టి సారించని అధికార యంత్రాంగం



**పార్వతిపురం రూరల్, జూన్ 16, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ ఓ పి ఆర్ డి గా వీధి లు నిర్వహిస్తున్న అధికారి యొక్క నిర్లక్ష్య మూలంగా గ్రామాల్లో అపరిశుభ్రత తాండవిస్తుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులతో పాటు కార్యదర్శులు సమాయత్తం చేసి పారిశుధ్యాన్ని మెరుగుపరిచాల్సిన అధికారి నిద్ర వస్తులో ఉన్నారని కేవలం కార్యాలయానికి పరిమితమైన క్షేత్రస్థాయిలో పారిశుధ్యం ఎలా ఉందో అన్న విషయంపై అవగాహన లేకపోవడం గాని ప్రజలు రోగాలు బారిన పడుతున్నారని అక్షర సత్యం.పంచాయతీల్లో అపరిశుభ్రత తాండవిస్తుంది. వీధుల్లోని వ్యర్థ పదార్థాలు ఎక్కడికక్కడ నిల్వ ఉన్నాయి. కాలువల్లో పూడికలు తీసే నాథుడు లేక కాలువలన్నీ కూడికలతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుంది. మరికొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో మురికి నీరు మూలంగా ప్రజలు రోగాల బారిన పడే అవకాశం లేకపోలేదు పంచాయతీల్లో అపరిశుభ్రత తాండవిస్తున్న పారిశుధ్య పనులు చేపట్టడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దోమలు చేరి అనేక రోగాల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో కాలువల్లో పరిస్థితి మరి దారుణంగా ఉంది పూర్తిగా కూడికలతో వేద పదార్థాలతో కాలువలు నిండిపోవడంతో మురికి నీరు ప్రవహించక ఎక్కడికక్కడ నిలవండి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రధానంగా మండలంలోని పెదగొండపల్లి ప్రధాన రహదారి పక్కనున్న చేతిబోరు వద్ద మురికి నీరు నిల్వ ఉంది,,, అలాగే సమీపంలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురికి నీరు రోడ్డుపైనే ప్రవహిస్తూ పాదచారులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. ఎం అన్నారం గ్రామంలో అయితే ఉన్న ఒక్క మంచినీటి భావి వద్ద మురికి నీరు నిల్వ ఉండిపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో మూడురోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ క్షేత్రస్థాయిల అధికారులకు మాత్రం అది చీమకుట్టినట్లు కూడా లేదనే చెప్పాలి. ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేసి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. మండల విషయానికి వస్తే ఇక్కడ అధికారులకు ఉన్నతాధికారుల మాటలు చెవిటోడు ముందు శంఖం ఊదడం అనే చెప్పాలి. సమావేశాల్లో హాజరై తలలు ఊపడం తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం అవి ఆచరణలో ఉంచరు. వాస్తవానికి మండల పరిధిలో 30 పంచాయతీలు ఉండగా దీంట్లో అనేక పంచాయతీల్లో అపరిశుభ్రత తాండవిస్తుంది. అనేక రోజుల నుంచి పారిశుధ్య పనులు చేపట్టలేదని అలాగే కాలువల్లో పూడికలు శుభ్రం చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు గానీ పిఓపిఆర్డి గాని దృష్టి సారించడం లేదని దీంతోనే అపరిశుభ్రత మూలంగా రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలు చేసి గ్రామస్థాయిలో పారిశుధ్య పనులు చేపట్టాలని ఆయా సర్పంచ్లు కోరుతున్నారు. ఈ విషయమై పిఓపిఆర్డికు వివరణ కోరగా క్షేత్రస్థాయిలో కార్యదర్శులను సూచనలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో సర్పంచులు స్పందించడం లేదని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు జరిగేలా చూస్తామని అన్నారు.

# రైతులకు అవసరమైన విత్తనాలు అందించాలి



**మెరకముడిదాం, జూన్ 16, మేజర్‌న్యూస్:** మెరకముడిదాం మండల వరి వ్యవసాయ సాగు రైతులకు అవసరమైన మేరకు వరి విత్తనములు అందించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి.రామ్ మాలిక్ నాయుడు వ్యవసాయ అధికారులను కోరారు. ఆదివారం గర్భాం గ్రామ పంచాయితీ సచివాలయం – 2 లో వరి విత్తనాలను పంపిణి చేసుందుకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మండలం లో ఏ ఒక్క రైతు నుండి విత్తనాలు అందలేదని ఫిర్యాదు రాకుండా చూసు కోవాలని చీపురుపల్లి వ్యవసాయ శాఖ ఏ.డి కోటేశ్వర రావు, మెరకముడిదాం మండల వ్యవసాయధికారి శ్రావణి తేజలకు

సూచించారు. మాజీ మండలాధ్యక్షుడు తాడ్డి.సన్యాసి నాయుడు, విజ్ఞప్తి మేరకు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయింది కావున మండలం లో ఇప్పుడున్న ఇద్దరు ఎంపిఈఓ లు,ఏడుగురు విలేజ్ అగ్రి కల్చర్ అసిస్టెంట్ లు,నలుగురు విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లతో మండలం లో గల 18 గ్రామ సచివాలయాల్లో సర్దుబాటు చేసుకొని రైతులకు ఇబ్బంది కలుగకుండా విత్తనాలు సరఫరా చేయించాలని, అలాగే మాజీ మండలాధ్యక్షుడు కోట్ల.మోతీ లాల్ నాయుడు సూచన మేరకు ఇన్చార్జి ఎంపీఈఓ,విహెచ్.ఏ, వి.ఏ.ఏలతో కాలం వెళ్ళబుచ్చకుండా అవసరమైన ఖాళీలను భర్తీ చేయాలని ఏ.ఓ, ఏ.డి లను రామ్ మాలిక్ మాయుడు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాడ్డి. సన్యాసి నాయుడు,మాట్లాడుతూ, మండలంలో అందరు రైతులకు వ్యవసాయాదికారులు సమాచారాన్ని ఇచ్చి వారి అవసరాలు తెలుసు కొవాలని కోరారు.కోట్ల.మోతీ లాల్ మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు కలుగకుండా పూర్తి స్థాయిలో అధికారులను నియమించాలని కోరారు. గర్భాం – ఎంపీటీసీ తాడ్డి. చంద్ర శేఖర్, సన్యాసి నాయుడు,మోతీ లాల్ నాయడు లు స్పందిస్తూ, రైతుల పంటసాగు ఎక్కువగా ఉన్నందున అదనపు విత్తనాలు కేటాయించాలని రామ్ మాలిక్ నాయుడు ను కోరారు. ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని అదికారుకు సూచించారు.

### -తోటపల్లి నీటిని తెచ్చి తీరుతాం

### -టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్ మాలిక్ నాయుడు

**తోటపల్లి నీరు తెస్తాం : రామ్ మాలిక్ నాయుడు..!**

పోలవరం పూర్తి కాగానే మెరకముడిదాం మండలానికి తోటపల్లి నీరు తెచ్చి తీరుతామని రామ్ మాలిక్ నాయుడు పునరుద్ఘాటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ కి కట్టుబడి ఉన్నామన్నారు. మెరకముడిదాం రైతులకు తోటపల్లి కాలువ చిరకాల వాంఛను నిజం చేసి చూపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్తి గా మెట్ట ప్రాంతం అయిన ఈ మండల రైతులకు తోటపల్లి నీటి అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో చీపురుపల్లి జనసేన ఇన్చార్జి శ్రీనివాస రావు,మోతీ లాల్ నాయుడు, సన్యాసి నాయుడు, చంద్ర శేఖర్, ఏ.డి కోటేశ్వర రావు, ఏ.ఓ శ్రావణి తేజ గర్భాం సర్పంచ్ గాబ్రియేల్, ఈ.ఓ వాసు, వీఆర్ఓ నాయుడు, సర్పంచులు రెడ్డి.వరం. తల చుట్ల.ఈశ్వర రావు ఆవాల.అప్పలనాయుడు,తెలుగు దేశం మండల నాయకులు తాడ్డి.శ్రీధర రావు,బంగార్రాజు,చంటి, బంగారి నాయుడు,సన్యాసి రావు, పొడుగు కృష్ణ, మూర్తి,పప్పల.క్రిష్ణ మిల్లీ కృష్ణ, సత్యారావు రెడ్డి. భాస్కర రావు, ఆనంద్, సింహ చలం, లక్ష్మణ తో పాటు సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు/ కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడీ!

### - ఫీజులు, పుస్తకాలు, బస్సు చార్జీల పేరిట తల్లిదండ్రులపై అదనపు భారం -అపహాస్యం అవుతున్న విద్యా హక్కు చట్టం : ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు

**నరసన్నపేట, జూన్ 16, మేజర్‌న్యూస్:** నూతన విద్యా సంవత్సరం మొదలైన సందర్భంగా పట్టణంలోని అన్ని ప్రయివేటు,కార్పొరేటు పాఠశాలలూ విద్యార్థుల తల్లిదండ్రులపై విపరీతంగా ఆర్థిక భారాన్ని మోపుతూ పేద మధ్యతరగతి ప్రజలపై అదనపు భారాన్ని మోపుతూ సొమ్ము చేసుకుంటున్నారని దీనిపై స్పందించవలసిన విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల దోపిడి పుస్తకాలు, యూనిఫామ్ లు అమ్మకంతో మొదలై అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరిచే కార్యక్రమాన్ని అడ్డు అదుపు లేకుండా నిర్వహిస్తున్నారని, విద్యా హక్కు చట్టం అపహాస్యం అవుతున్నా జిల్లా మండల విద్యాశాఖ అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరించడం వల్ల ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టానుసారం వ్యవహరించడం జరుగుతుందని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు అన్నారు . ఈ మేరకు ఆయనొక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా పేద,మధ్య తరగతి వర్గాల ఆర్థిక ఇబ్బందులను పట్టించుకోకుండా ఫీజులు ఇష్టానుసారం పెంచుతున్నారని, వీరిని కట్టడి చేయాల్సిన యంత్రాంగం ఎప్పటికప్పుడు మౌనం వహిస్తుండడం దారుణమని అన్నారు. జిల్లా విద్యా శాఖ వర్గాల నిఘా కానీ సంబంధిత వర్గాల నియంత్రణ కానీ లేకపోవడంతో చాలా చోట్ల ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు కనీస ప్రమాణాలు లేకపోయినా ఫీజులు మాత్రం ఇబ్బడిముబ్బడిగా పెంచుకుంటూ పోతున్నారని అన్నారు. ఫీజులతో పాటే బుక్స్, యూనిఫాం, స్కూల్ బస్ చార్జీల పేరిట పెద్ద ఎత్తున సొమ్మును వసూలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారని వాపోయారు. వీటిపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుని యాజమాన్యాల దోపిడీని అరికట్టాలని, లేనియెడల ఏఐఎస్ఎఫ్ తరఫున నిరసన కార్యక్రమాలతో పాటు, విద్యాశాఖ కార్యాలయాలలు, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.



## మొక్కు చెల్లించుకున్న టీడీపీ కార్యకర్తలు



**నరసన్నపేట, జూన్ 16, మేజర్‌న్యూస్:** మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టిడిపి -జనసేన -బీజేపీ పార్టీల కూటమి అఖండమైన విజయం సాధించాలని, చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా, నరసన్నపేట కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఎమ్మెల్యేగా గెలుపొందాలని కోరుకున్న టిడిపి కార్యకర్తలు, పార్టీ అభిమానులు తమ కోరిక నెరవేరినందుకు తిరుమల, తిరుపతి, శ్రీ వెంకటేశ్వర స్వామి కాలినడకన కొండకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి నరసన్నపేట చేరుకున్న వీరు మబగాంలోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి -సుగుణమ్మ దంపతులను దృశ్యాలువతో సత్కారించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశా రు. నరసన్నపేట పట్టణ శివనగర్ కోలని పార్టీ అభిమానులు రావాడ గణపతి రావు, చింతు వెంకటరమణ, వాన రాంబాబు, బాడన కోటేశ్వరరావు రావు, కింజరాపు వంశీ కృష్ణ.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొంది కూటమి ప్రభుత్వం ఏర్పడిందని చంద్రబాబు ముఖ్యమంత్రిగా నరసన్నపేట శాసనసభ్యులుగా బగ్గు రమణమూర్తి ప్రజలు అఖండ మెజారిటీతో ఎన్నుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చిందని, వెంకటేశ్వర స్వామి తమ కోరిక తీర్చడంతో ఆనందంగా మొక్కులు చెల్లించుకున్నామని అన్నారు.

## నవధాన్యాలు వేద్దాం భూమికి సారం ఇద్దాం



**బొబ్బిలి, జూన్ 16, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం కోమటిపల్లి రైతు భరోసా కేంద్రంలో ఆదివారం నవధాన్యాలు కలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకుడు పొట్నూరు కిరణ్ నవధాన్యాలు గురించి ప్రకృతి వ్యవసాయం గురించి రైతులు కి అవగాహన కలిగించేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఉరిటి శంకరరావు సీరాపు శ్రీరాములు రైతులు గ్రామ పెద్దలు పాల్గొవడం జరిగింది.

### శ్రీ సరస్వతి శిశు మందిర్

## పాఠశాలలో ఆచార్యలో ఎంపిక



**బొబ్బిలి, జూన్ 16, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణం శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ఆదివారం బాలవికాసకేంద్రాల నిర్వహణకు సంబంధించి మాతాజీ/ఆచార్యులను ఎంపికలు (ఇంటర్వ్యూ) జరిగాయి. జిల్లాకన్వీనర్ కొల్లూరి జగన్నాధ రావు, జన్నిముత్యాలు డివిజన్ ధర్మప్రచారకులు ధూపంవాసు మరియు సింగిడి నరసింగరావు తదితరుల ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో 16 మండలాలు నుండి కార్యకర్తలు పాల్గొన్నారు వీరందరికీ మధ్యాహ్నం భోజనం శ్రీపూసర్ల శ్రీనివాసరావు (శ్రీలక్ష్మీ జ్యూయలర్స్) సమర్పించారు.

## స్వచ్ఛ నాగావళి.. మనందరి బాధ్యత..



**శ్రీకాకుళం జూన్, జూన్ 16, మేజర్‌న్యూస్:** దేవతలుగా కొలిచే సాంప్రదాయం మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్లో అనాధి నుంచి వస్తుందని... నదులను పరిరక్షించే బాధ్యత అందరిపై ఉందని... శ్రీకాకుళం నగర వాసులకు దాహార్తిని తీర్చే నాగావళి నది పరిరక్షణ కు ముందుకు వస్తున్న యువతకు సలాం చెబుతున్నామని శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్రావు అన్నారు. ఆదివారం శ్రీకాకుళం నగరంలో హాయతి నగరం ఒడ్డున నాగావళి నది పరిశుభ్రత కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు... మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మరియు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు.. పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఈ బృహత్తర యజ్ఞంలో శ్రామికుల వలే పనిచేశారు. విడతల వారీగా నదిని శుభ్రపరుస్తూ... స్వచ్ఛ శ్రీకాకుళం స్థాపనలో బాగస్వామ్యం అవుతున్నారు.. నదులు సమృద్ధిగా నీటి సరఫరా చేస్తూ... మనుషులకు.. జంతువులకు రైతులకు కావలసిన త్రాగునీరు.. సాగునీరు అందిస్తాయని అన్నారు.. నదిని కలుషితం కాకుండా చూసే బాధ్యత అందరిపై ఉందన్నారు... శ్రీకాకుళం నగర ప్రజలు చెత్తను.. ఇతర వ్యర్థ పదార్థాలను నదిలో వేయకుండా.. ఇంటికి వొచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని లేదా వీధిల్లో ఏర్పాటు చేసే చెత్త కుండీల్లో వేయాలని ఆయన సూచించారు.. శ్రీకాకుళం నగరాన్ని సుందర నగరం గా తీర్చిదిద్దే పనిలో పద్దామని దీనికి ప్రజలు సంపూర్ణ సహకారాన్ని అందించాలని మున్సిపల్ హెల్త్ అధికారి సూచించారు... ఒక యువకుని మదిలో వొచ్చిన ఆలోచన కు సామాజిక మీడియా లో చూసి నగర వాసులు అంతా కలిసి కట్టుగా ముందుకు రావడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరాప్రసాద్ సాసపు జోగినాయుడు గోలీ ఉమా మహేశ్వర రావు డాక్టర్ జీఎన్.. రావు టీడీపీ నేత.. తోలేటి వెంకన్న యాదవ్ ఐతం ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం అధికారులు.. ఆచార్య విష్ణుమూర్తి డాక్టర్ బలరాం... హల్లో సిక్కోలు ప్రతినిధులు పి. ప్రశాంత్.. మధు.. ప్రణీత్.. తదితరులు పాల్గొన్నారు.

# ఆతని నేత్రాలు సజీవం



**శ్రీకాకుళం, జూన్ 16, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలో చిన్నబరాటం వీధిలో నివాసం ఉంటున్న ప్రముఖ వ్యాపార వేత్త చంద్రమౌళి డిపార్టుమెంట్ స్టోర్ ప్రోప్రైయటర్ పట్నాల. చంద్రమౌళి శ్వరరావు వయస్సు 72 సంవత్సరాలు ఈ రోజు గుండె పోటుకారణంగా మృతి చెందారు. వారి నేత్రాలను దానం చేయాలని నిర్ణయించుకుని కుటుంబ సభ్యులు (జామి.రమేష్, పట్నాల. నవీన్ కుమార్) రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావుకి తెలియజేసారు. దాంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ సుజాత, సహాయకులు ఉమా శంకర్ ద్వారా అతని కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు, దుర్గా శ్రీనివాస్ మరియు ఇతర సభ్యులు అభినందించారు. నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 7842699321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.

## 102 మందికి ఉచితముగా హెూమియో మందులు పంపిణీ



**భీమునిపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 73వ ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో 102 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా హెూమియో మందులు ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి. జగన్నాధ రావు, టి.జె. మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే ఎస్. ఎన్. మూర్తి, కె.చంద్ర శేఖర్, కే. వి.భానోజిరావు, కె.పద్మజ, కె.శ్రీనివాసరావు, కె.అనురాధ, ఫౌండేషన్ సభ్యులు ,వి.లక్ష్మణరావు,వి. శ్రీనివాసరావు, వి.రాంబాబు,ఎం. శంకర్, గంధ రాము, వి.తాతాజీ, ఎన్.కిషోర్, సాయి పాల్గొన్నారు.

## పద్మనాభం గ్రామంలో ఘనంగా ప్రారంభమైన దుర్గాలమ్మ అమ్మవారి పండగ



**పద్మనాభం, జూన్ 16, మేజర్‌న్యూస్:** పద్మనాభం గ్రామంలో కొలువుదీరిని దుర్గాలమ్మ అమ్మవారి పండగ మహెూత్సవం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సాయంత్రం దేవర మహెూత్సవంను నిర్వచించి అమ్మవారిని గ్రామంలోకి తీసుకొచ్చా రు. అయితే 17 వతేదీన తొలేళ్లు,18 న గుడిలో అమ్మవారికి కుంకుమ పూజలు, అనుపోత్సవంను నిర్వహిస్తారని ఉత్సవ కమిటీ సభ్యులు అవనాపు దేముడు తెలిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన్ల సతీష్



**నర్సీపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుటుంబ, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను రాష్ట్ర సచివాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు నర్సీపట్నానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర పదాధికారి అడిగర్ల సతీష్ తెలిపారు. ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిసిన అనంతరం వెలగపూడి సచివాలయం చేరుకొని వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధిపై విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులను నియమించాలని, మరిన్ని పడకలను పెంచేలా నిర్ణయం తీసుకోవాలని, ఆసుప త్రిలోని బ్లడ్ బ్యాంక్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలు నర్సీపట్నంలోనూ అందుబాటులోకి తీసుకురావాలని, తద్వారా మైదాన గిరిజన ప్రాంతాలకు చెందిన రెండు జిల్లాల ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే వైద్యుల నియామకానికి,ఆసుపత్రి అభివృద్ధికి, చర్యలు తీసుకుంటానని, త్వరలోనే నర్సీపట్నం పర్యటనకు వస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు సతీష్ తెలిపారు.

## చోడె పట్టాభిరామ్ విశాఖ తూర్పు టిడిపికి వెన్నెముక వంటి వారు

### ఎమ్మెల్యే వెలగపూడి



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి విశాఖ తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాఖకు వెన్నెముక వంటి వారని విశాఖ తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పేర్కొన్నారు ఉషోదయ జంక్షన్ వద్ద చోడె పట్టాభిరాం 62వ జన్మ దినోత్సవ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో అప్రతి హతంగా సాగుతున్న తన గెలుపు వెనుక వెన్నెముకలా చోడె పట్టాభి రాం ఉన్నారన్నారు అతని అమూల్యమైన సేవలు పార్టీకి, నాయకులకు,కార్యకర్తలకు చాలా కీలకమన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి వెలగ పూడి సృజన మాట్లాడుతూ తూర్పులో ఎమ్మెల్యేగా వెలగపూడి విజయం వెనుక పట్టాభిరాం కృషి చాలా ఉందన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపి నాయకులు బైరెడ్డి పోతనరెడ్డి,తెడ్డు రాజు,తెడ్డు నూక రత్నం,గొలగాని పోలారావు, పీతల అమరేంద్ర,బొట్ట వెంకట రమణ,17వ వార్డు టీడీపి సీనియర్ నాయకుడు చిన్నిపిల్లి నరేంద్ర, 17వ వార్డు టీడీపి కార్యకర్తలు వాసు, శివ,ఆనంద్,శ్రీను,తారక్,టీడీపి బిసి నాయకులు ఆడారి కామేశ్వర రావు,కాళ్ళ శంకర్,పలువురు బీజేపీ,జనసేన నాయకులు,కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం చోడె పట్టాభిరామ్ మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## రజస్వల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి ప్రతినిధి శంభంగి



**బొబ్బిలి, జూన్ 16, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం పారాది గ్రామం కి చెందిన వైఎస్ఆర్సీపీ సైనియర్ కార్యకర్త సారికి పైడిరాజు, కళ్యాణి దంపతుల కుమార్తె యశ్విత రజస్వల ఆహ్వానం మేరకు బొబ్బిలి మండల ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణు గోపాల నాయుడు ఆదివారం హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఉత్తరావిల్లి ధనుంజయ నాయుడు,అడ్వకేట్ రుంకాన ప్రసాద్,జగన్నాథపురం గ్రామ సర్పంచ్ ప్రతినిధి బొద్దల సత్యనారాయణ, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు ఉత్తరావిల్లి అప్పలనాయుడు, తమ్మిరెడ్డి దామోదర్ రావు,అల్లాడ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పెదపాడు గ్రామంలో రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, జూన్ 16, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం పెదపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరుపు విజయ్ కుమార్ రైతులుకు తమ చేతులు మీదుగా విత్తనాలను ఆదివారం పంపిణీ చేశారు. ఏమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో రైతులకు సరిపడా విత్తనాలను, వ్యవసాయ యంత్రాలను పంపిణీలో తక్కువ రాకుండా జాగ్రత్త పడి అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు నన్ను గెలిపించిన మొదటి కార్యక్రమం అచ్చుతాపురం మండలంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేయడం చాలా అదృష్టం అని తేలియజేశారు. వ్యవశాయ శాఖా అధికారి బి.శంకర్ గోవింద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మన డివిజన్ పరిధిలో 1318, క్వింటాళ్ల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని అచ్చుతాపురం మండలానికి 150 క్వింటాళ్ల సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. శ్రీకాకుళం సన్నాలు ధర 1254 కాగా రైతులకు సబ్సిడీ పై 300 చెల్లించాలని తేలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉమ్మడి పార్టీ నాయకులు జనపరెడ్డి నరసింహారావు,జె.శ్రీను, సర్పంచ్ అరుణా,పీలా తులసరాం,కర్రి ఆదినారాయణ,మోటూరి శ్రీ వేణి, శరగడం నాగార్జున,కాండ్రేగుల సూర్య నారాయణ, జనపరెడ్డి సూర్య నారాయణ, క్రిష్ణా రావు, వ్యవసాయ అధికారి పి.మెహన్ రావు, జ్యోత్న్న, విస్తరణ అధికారులు కె.బి.సూర్యనారయణ, వరలక్ష్మి,వివిఎలు నీరజ, ఎస్ రాజకుమారి,జనసేన కార్యకర్తలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈదుల్ అజ్ పర్వదినం బక్రీద్



**అక్కయ్యపాలెం, జూన్ 16, మేజర్‌న్యూస్:** మహత్తర త్యాగదినం. ప్రపంచంలోని ముస్లింసోదరులంతా జిల్ హజ్ మాసం పదవ తేదీన పండుగ జరుపుకుంటారు. దీన్ని బక్రీద్ పండుగ అని కూడా అంటారు. ఇదేరోజు అరేబియా దేశంలోని మక్కా నగరంలో 'హజ్' ఆరాధన జరుగుతుంది. లక్షలాదిమంది యాత్రికులతో ఆ పవిత్రనగరం కళకళలాడుతూ ఉంటుంది.' లబ్బైక్ ' నినాదాలు సర్వత్రా మిన్నంటుతూ ఉంటాయి. అల్లాహ్ ఆదేశాలను, ప్రవక్తవారి సంప్రదాయాలను పాటించడంలో భక్తులు నిమగ్నమై ఉంటారు. నేల ఈనినట్లు కనిపించే ఆ జనవాహినిలో ' తవాఫ్ ' చేసేవారు కొందరు, 'సఫా మర్వా ' కొండలమధ్య 'సయీ' చేసేవారు కొందరు,'జమరాత్' పైరాళ్ళ రువ్వేవారు కొందరు, 'జమ్ జమ్' జలం గ్రోలే వారు మరికొందరు. అదొక అపురూపమైన సుందరదృశ్యం. రమణీయమైన అద్భుత సన్నివేశం. అల్లాహ్ స్తోత్రంతో పరవశించి తన్మయత్వం చెందే ఆధ్యాత్మిక కేంద్రబింబం. ఆ అపూర్వ హజ్ దృశ్యాన్ని ఊహిస్తేనే హృదయం పులకించి పోతుంది. ఒకప్పుడుఎలాంటి జనసంచారమే లేని నిర్జీవ ఎడారి ప్రాంతమది. కాని ఈనాడు దైవానుగ్రహంతో నిత్యనూతనంగా కళకళలాడుతూ యావత్ ప్రపంచ ముస్లిం సమాజానికి ప్రధాన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. ఆ పుణ్యక్షేత్రమైన మక్కాలో జరిగే హజ్ ఆరాధనకు, ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సమాజం జరుపుకునే ఈదుల్ అజ్ హా (బక్రీద్ ) పండుగకు అవినాభావ సంబంధం ఉంది. ఈ పండుగకు, హజ్ , ఖుర్బానీలకు మూలకారణం హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం. ఇబ్రాహీం(అ) గొప్పదైవప్రవక్త. ఆయన దేవునికి ప్రియ మిత్రుడు. ఆయన తన పూర్తిజీవితం ద్వారా దైవ ప్రసన్నతకు మించిన కార్యం మరొకటి లేదని నిరూపించారు. కలలో కనిపించిందికూడా కరుణామయుని ఆజ్ఞగానే భావించి, ఆచరించేవారు. ఒకరోజు ఇబ్రాహీం ప్రవక్త తనచిన్నారి తనయుడు ఇస్మాయీల్ గొంతుకోస్తున్నట్లు కలగన్నారు. దీన్ని ఆయన దైవాజ్ఞగా భావించి, తనయునితో సంప్రదించారు. తండ్రికి దగ్గ ఆతనయుడు వెనకా ముందు ఆలోచించకుండా త్యాగానికి సిద్ధమయ్యాడు వెంటనే ఇబ్రాహీం ప్రవక్త(అ) తనయుని మెడపై కత్తి పెట్టి 'జబహ్' చెయ్యడానికి ఉపక్రమించారు. దీంతో ఆత్యాగధనుల పట్ల అల్లాహ్ ప్రసన్నత పతాక స్థాయిన ప్రసరించింది.. 'నాప్రియ ప్రవక్తా ఇబ్రాహీం! నువ్వు స్వప్న ఉదంతాన్ని నిజం చేసి చూపించావు. నాఆజ్ఞా పాలనలో మీరిద్దరూ మానసికంగా సిద్ధమైన క్షణంలోనే నేనుమీతో ప్రసన్నుడనయ్యాను. నా పరీక్షలో మీరు పరిపూర్ణంగా సఫలీకృతులయ్యారు. ఇక భౌతిక చర్యగా మిగిలిపోయిన బలి తతంగంతో నాకు నిమిత్తం లేదు. మీరిప్పుడు సంపూర్ణంగా విశ్వాసులయ్యారు. ఈ శుభసమయాన మీత్యాగనిరతికి గుర్తింపుగా స్వర్గంనుండి ఒక దుంబాను పంపుతున్నాను.' అని పలికింది దైవవాణి. వెంటనే చిన్నారి ఇస్మాయీల్ స్థానంలో ప్రత్యక్షమైన గొర్రెజాతికి చెందిన పొట్టేలును జబహ్ చేశారుఇబ్రాహీం అలైహిస్సలాం. ప్రపంచవ్యాప్తంగా ఈనాడు ముస్లిం సమాజం జరుపుకుంటున్న బక్రీద్ పండుగ ఆమహనీయుల త్యాగస్మరణే. ఆర్థిక స్థోమత కలిగినవారు హజ్ యాత్రకు వెళ్ళగలిగితే, స్థోమత లేనివారు తమతమ ఇళ్ళవద్దనే పండుగ జరుపుకుంటారు. ఖుర్బానీలు ఇస్తారు. ఆ స్థోమతకూడా లేనివారికి దైవం రెండు రకతుల నమాజు ద్వారానే హజ్ , ఖుర్బానీలు చేసినవారితో సమానంగా పుణ్యఫలాన్ని ప్రసాదిస్తాడు. అందుకని పండుగ సంతోషాన్ని గుండెల్లో నింపుకొని, హద్దుల్ని అతిక్రమించకుండా పండుగ జరుపుకోవాలి. ఇబ్రాహీం, ఇస్మాయీల్ గార్లస్పూర్తిని అందిపుచ్చుకోవాలి. దైవభీతి, పాపభీతి, బాధ్యతాభావం, సత్యం, న్యాయం, ధర్మం, త్యాగం, సహనం లాంటి సుగుణాలను మనసులో ప్రతిష్టించుకోవాలి. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం ఎలాంటి త్యాగానికైనా సదా సన్నద్ధులై ఉండాలి. ధనప్రాణ త్యాగాలతో పాటు, మనోవాంఛలను త్యాగం చెయ్యాలి. స్వార్థం, అసూయా ద్వేషాలనూ విసర్జించాలి. సాటివారి సంక్షేమంకోసం ఎంతోకొంత త్యాగంచేసే గుణాన్ని అలవరచుకోవాలి. ఈవిధమైన త్యాగ భావాన్ని మానవుల్లో జనింపజేయడమే ఈదుల్ అజ్ హా (బక్రీద్ ) పర్వదిన పరమార్థం.

# విద్యార్థుల లక్ష్యానికి 10వ తరగతి మొదటి మెట్టు కావాలి

### : మలసాల భరత్ కుమార్



**అనకాపల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా తూర్పు కాపు టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో 550 మార్కులు పైన పొందిన తూర్పు కాపు విద్యార్థులకు ప్రతిభా పురష్కారం, స్కాలర్ షిప్ లను అనకాపల్లిలో జివిఆర్ రెసిడెన్సిలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు, ప్రముఖ రాజకీయ నాయకులు మలసాల భరత్ కుమార్, ఏపీ కత్వా కేఏటీడబ్ల్యూఏ రాష్ట్ర స్థాయి నాయకులు, 82వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్నా రమేష్, 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, తూర్పు కాపు సంఘ అధ్యక్షులు పలకా రాము, ఉషోదయ సంస్థల అధినేత రమణాజీ, సరస్వతి విద్యాసంస్థల అధినేత సుంకర శ్రీనివాసరావు, ఇతర కాపు పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరైనారు. వేపాడ చిరంజీవి మాట్లాడుతూ విద్య యొక్క ఆవశ్యకతను, ప్రతిభ ఎలా కనబరచాలి, ప్రస్తుత విద్యా విధానంలో వచ్చిన మార్పులుకు అనుగుణంగా విద్యార్థులు సంసిద్ధులు కావాలని, సేవాభావం కలిగి ఉండాలని తెలియజేశారు. మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ మీ లక్ష్యానికి పదవ తరగతి మొదటి మెట్టు అని కాబట్టి మీ లక్ష్యసాధనకు అనుగుణంగా మెలగాలని ఎటువంటి సహాయము కావాలన్నా నేను ముందుండి అందిస్తానని తెలియజేశారు. అనకాపల్లి తూర్పు కాపు సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం పేద విద్యార్థులను దత్తత తీసుకోవడం, సరైన విద్యా విధానానికి సలహాలు సూచనలు అందిస్తూ విద్యార్థులు యొక్క భవిష్యత్తుకు భరోసాగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి కాట్వా సభ్యుల హాజరైనారు.

# పేదవాడి ఇంటి కంటే మీ ప్యాలెస్‌లో బాత్రూం సైజు పెద్దదే

### -మీది పైత్యం..మాది పారదర్శకత!
### -ట్విట్టర్‌లో గంటా ఫైర్



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** ప్రజల ఆస్తులకు మనం కేవలం కస్టోడియన్లం అనే వాస్తవాన్ని గ్రహించనంత వరకు ఏ రాజకీయ పార్టీ ప్రజలకు చేరువ కాలేదని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు అభిప్రాయపడ్డారు. అవసరం ఉన్న చోట పనులు చేపట్టకపోవడం ఎంత బాధ్యతా రాహిత్యమో, అవసరం లేని చోట వందల కోట్లు దుబారా కూడా అంతే బాధ్యతా రాహిత్యమంటూ ఆయన ఆదివారం ట్విట్టర్ (ఎక్స్)లో వైసీపీ తీరును ఎండగట్టారు. పేదలకు మీరు కట్టించిన ఇంటి విస్తీర్ణం కంటే మీ ప్యాలెస్‌లో బాత్రూం సైజు పెద్దదేనంటూ జగన్ తీరును ఆయన ప్రస్తావించారు. జగన్ తన నివాసం కోసం విశాఖలో 10 ఎకరాల్లో రూ.450 కోట్లు కావాల్సి వచ్చిందని, దీని కోసం వందల మంది స్థానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ మంచి ఆదాయాన్ని తీసుకు వస్తున్న హరిత రిసార్ట్స్‌ను వారం రోజుల్లో నేల మట్టం చేశారని గుర్తు చేశారు. అసలేం కడుతున్నారో చెప్పకుండా ఎందుకు గోప్యత పాటించాల్సి వచ్చిందని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రుషికొండ వస్తే ఎందుకు అడ్డుకున్నారని, రూ.91 కోట్లతో ఫైవ్ స్టార్ హెూటల్ కడుతున్నామని ప్రకటించారని, తీరా చూస్తే కట్టడాలు కూల్చడానికి, మట్టి తవ్వకానికే రూ.95 కోట్లు ఖర్చు చేశామని లెక్క రాశారని, ఆ రూ.95 కోట్ల నిర్మాణ వ్యయాన్ని కూడా చివరికి రూ. 460కోట్లకు ఎలా పెంచేశారని ప్రశ్నించారు. ఇవన్నీ దాచేసి సిగ్గు లేకుండా ట్వీట్లు పెడుతున్నారని వైసీపీపై గంటా ఎద్దేవా చేశారు.

**అప్పుడు ఏర్పాట్లు లేవా?**

విశాఖపట్నానికి అనేక సార్లు రాష్ట్రపతులు, ప్రధానులు, గవర్నర్లు వచ్చారు. వారి హెూదాకు తగ్గ విడిది ఏర్పాట్లు జరిగాయని, వారి కోసమే వివాదాస్పద రుషికొండ భవన నిర్మాణమని ఇప్పుడు తీరిగ్గా చెప్పడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమంటూ గంటా చెప్పుకొచ్చారు. ఈ రాష్ట్రాన్ని సొంత జాగీరులా భావించి ఏం కడుతున్నారో కూడా ఎవరికీ తెలీకుండా వందల కోట్ల జనం సొమ్ముతో అవసరం లేని భవనం కట్టిన మీది పైత్యం..ప్రజల డబ్బుతో కట్టిన భవనాన్ని ప్రజలకు చూపించిన మాది పారదర్శకత అంటూ వివరణ ఇచ్చారు. మీరు పారదర్శకత లేని పాలన చేశారు కాబట్టే ప్రజలు మిమ్మల్ని, మీ పార్టీని పాతరేసి సమాధి చేశారని జగన్‌ను దెప్పిపొడిచారు. ఈ పైత్యపు ప్రేలా వ న ల కారణంగానే విశాఖ ప్రజలు మీ పార్టీని ఛీ కొ ట్టా ర ని, అయినా మీకు సిగ్గు రాలేదని, విశాఖలో అత్యవసరంగా చెయ్యాల్సి న ప్రజా సమస్యల్ని గాలికొదిలేసి యుద్ధ ప్రాతిప దికన రుషి కొండ భవనాన్ని నిర్మించడం ఈ అయిదేళ్లలో విశాఖకు మీరు చేసిన ఘన కార్యంగా భావించాలా? అని అడిగారు.

ఆ డబ్బుతో పేదలకు పనికొచ్చే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయవచ్చని, మీరు సాగించిన ఈ దాష్టీకాల్ని కూడా గొప్పగా చెప్పుకోవాలని చూస్తే 2024 ఎన్నికల్లో మిస్ అయిన సింగిల్ డిజిట్ 2029 ఎన్నికల్లో ఖాయమవుతుందని గంటా హెచ్చరించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నూతన మండల కమిటీ ఎన్నిక



**దేవరాపల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె. వి రమణ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి ఆదిరెడ్డి చిన కన్నబాబు, త్రినాధ్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని, అన్వర్, వలి, పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా పోతల చిన అప్పలనాయుడు, (అడ్వకేట్), కార్యదర్శిగా రొంగలి సత్యం మాస్టారు, ట్రెజరర్ గా బడబల్ల సత్యం, ఉపాధ్యక్షుడిగా డి. వెంకటపతి రాజు, సహయ కార్యదర్శులుగా రంధి వెంకటరావు, గంగవంశం సంతోష్ , గంగవంశం రజినీ, సి.హెచ్.పెద్ది నాయుడు, గండిపడాల మధులను ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదికలో మండల కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులకు జిల్లా అధ్యక్షుడు కె .వి.రమణ దిశా నిర్దేశం చేస్తూ నివేదికను ముందుకు తీసుకుని వెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయ్యాలని, రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే సమాచారం చట్టంపై అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామంలో గ్రామ సభలను సక్రమంగా జరిగేటట్లు చూడాలని కోరారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను రమణ అభినందించారు.

## ఆనందపురం గంటాకు ఘన స్వాగతం



**ఆనందపురం, జూన్ 16, మేజర్‌న్యూస్:** భీమిలి కోటని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, ఆదివారం సాయంత్రంలో భీమిలి నియోజకవర్గంలో అన్నవరం గ్రామంలో విజయోత్సవ ర్యాలీకి బయలుదేరిన సందర్భంగా ఆనందపురం జంక్షన్ వద్ద మండల నాయకులు పార్టీ శ్రేణులు శాసనసభ్యులు వాహనం ఆపి పువ్వులతో స్వాగతం పలికారు అనంతరం రెండు నిమిషాల పాటు కార్యకర్తలతో మాట్లాడి అన్నవరం బయలుదేరారు ఈ కార్యక్రమంలో ఆనందపురం,టిడిపి మండల నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మ్మెల్యే కొణతాలను సత్కరించిన టీడీపి నాయకులు



**అనకాపల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ఆదివారం పార్లమెంట్ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు విగ్రహానికి భారీ గజమాలవేసి ఘనమైన జోహార్లు అర్పించారు. అనంతరం పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ను నాగ జగదీష్, నారాయణరావు కలిసి భారీ గజమాలవేసి శాలువాతో సత్కరించి రామకృష్ణ చిత్రపటాన్ని బహుకరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫాదర్స్ డే వేడుకలు



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానంద సంస్థ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న తండ్రులను, సూర్యనారాయణ, నాగేశ్వరరావు గార్లను వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. జహీర్ అహ్మద్ గారు సాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు కూడా మనకి జీవితాన్నిచ్చిన తల్లిదండ్రులను గౌరవించాలని, ఫాదర్స్ డే సందర్భంగా ఈ తండ్రులకు సన్మానం చేయడం, నా అదృష్టంగా భావిస్తున్నానని, ఎంతోమంది తల్లిదండ్రులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి భరోసాగా నిలబడ్డ సంస్థ వారిని, సంస్థ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు , సంస్థ సభ్యులు అప్పలకొండ, సోంబాబు సంస్థ మహిళా సభ్యులు ఉమాదేవి, రాణి, రత్న, సుజాత, ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ చిన్న దుర్గాలమ్మ ఆలయ జాతర మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీ



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** దక్షిణ నియోజకవర్గం 34 వార్డు పరిధిలో గల డాల్ఫిన్ జంక్షన్ వద్ద గల శ్రీశ్రీశ్రీ చిన్న దుర్గాలమ్మ తల్లి వార్షిక జాతర మహెూత్సవంలో భాగంగా ఈరోజు దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవారి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొని, భక్తులకు కాసేపు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ అమ్మవారి జాతరలో పాల్గొనే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, అమ్మవారి కరుణతో నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు .కార్యక్రమంలో టిడిపి ,జనసేన, బిజెపి ,నాయకులు నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి త్రాగునీరు చేరాలి

## ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు



**రావికమతం, జూన్ 16, మేజర్‌న్యూస్:** ప్రతి ఇంటికి త్రాగనీరు చేరే విధంగా నిర్మాణం చేపట్టాలని చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ఆదేశించారు. తత బంధ పంచాయతీ శివారు గ్రామాలు ఎల్ ఎన్ పురం, బూరుగుపాలెం, బలిజ పాలెం లో జనజీవన్ మిషన్ పథకంలో భాగంగా 95 లక్షల రూపాయలు తో నిర్మించనున్న ఇంటింటికి కుళాయిల పథకానికి ఆదివారం ఎమ్మెల్యే రాజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో నిర్మాణం అవుతున్న పనులు తూతూ మంత్రంగా చేపట్టడం వలన పలు ఇళ్ళకు నీరు చేరలేదని గతంలో ఫిర్యాదులు ఉన్నాయన్నరు. గ్రామీణ నీటి సరఫరా విభాగ ఇంజనీరింగ్ అధికారులు ప్రతి ఇంటికి తాగునీరు చేరే విధంగా పైపులైను నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ గ్రామాల ప్రజల నుంచి ఇళ్లకు నీరు చేరలేదని ఫిర్యాదులు అందిన యెడల నిధులు విడుదల నిలుపు చేస్తానని హెచ్చరించారు. సర్పంచ్ గోకివాడ రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, చినపాచిల సూపర్ సర్పంచ్ కోమటి శంకర్ రావు.

# తక్షణమే ఖాళీగా ఉన్న పోలీస్ తక్షణమే ఖాళీగా ఉన్న పోలీస్ రిక్రూట్మెంట్ ఉద్యోగులను భర్తీ చేయాలి



**సారవకోట, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తి'రి గత ప్రభుత్వంలో గ్రాడ్యుట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో హడావుడిగా ఇచ్చిన 6500 పోలీస్ ఉద్యోగాలు ఇస్తామంటూ నిరుద్యోగ యువతకు ఆశ చూపి ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతకు మోసం చేసిందని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ముందు 6,500 ఉద్యోగాల భర్తీ కి ఆడవడి చేసి తదుపరి కోర్ట్ కేసులు నెపముతో పక్కకి నెట్టి నిరుద్యోగ యువకులకు మోసం చేయడంభావ్యం కాదు. సార్వత్రిక ఎన్నికలలో యువత మొత్తం ఓటమికే మద్దతు పలకడం శుభ పరిణామం. గత ఆరు ఏళ్లగా ఎదురు చూసిన నిరుద్యోగులకు తక్షణమే ఖాళీలను గుర్తించి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయడమే కాకుండా గత నోటిఫికేషన్ కోర్టులో నడుస్తున్న కేసులు విషయములో చొరవ తీసుకొని భర్తీ చేయటమే కాకుండా పాత పద్ధతిలోనే నియామకాలు చేపట్టాలని నిరుద్యోగ యువతీ యువకుల ఆవేదన అర్థం చేసుకొని మన ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకోవాలని నిరుద్యోగ జ్యోతి తరపున విజ్ఞప్తి చేస్తున్న సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ. ఉద్యోగులను భర్తీ చేయాలి : సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తి'రి గత ప్రభుత్వంలో గ్రాడ్యుట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో హడావుడిగా ఇచ్చిన 6500 పోలీస్ ఉద్యోగాలు ఇస్తామంటూ నిరుద్యోగ యువతకు ఆశ చూపి ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతకు మోసం చేసిందని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ముందు 6,500 ఉద్యోగాల భర్తీ కి ఆడవడి చేసి తదుపరి కోర్ట్ కేసులు నెపముతో పక్కకి నెట్టి నిరుద్యోగ యువకులకు మోసం చేయడంభావ్యం కాదు. సార్వత్రిక ఎన్నికలలో యువత మొత్తం ఓటమికే మద్దతు పలకడం శుభ పరిణామం. గత ఆరు ఏళ్లగా ఎదురు చూసిన నిరుద్యోగులకు తక్షణమే ఖాళీలను గుర్తించి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయడమే కాకుండా గత నోటిఫికేషన్ కోర్టులో నడుస్తున్న కేసులు విషయములో చొరవ తీసుకొని భర్తీ చేయటమే కాకుండా పాత పద్ధతిలోనే నియామకాలు చేపట్టాలని నిరుద్యోగ యువతీ యువకుల ఆవేదన అర్థం చేసుకొని మన ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకోవాలని నిరుద్యోగ జ్యోతి తరపున విజ్ఞప్తి చేస్తున్న సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ.

# ఎమ్మెల్యే లోకం మాధవికి అభినందనల వెల్లువ



**పూసపాటిరేగ, జూన్ 16, మేజర్‌న్యూస్ :** నెల్లిమర్ల ఎమ్మెల్యేగా లోకం మాధవి మొదట మహిళగా తొలిసారి ఎన్నిక్కావడంతో పూసపాటిరేగ మండలానికి చెందిన తెదేపా, జనసేనకు చెందిన నాయకులు,, కార్యకర్తలు నుంచి అభినందనలు వెళు ్ళ వెతుకుతూనే ఉన్నాయి. మండలానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కుమిలి మాజీ సర్పంచ్ దల్లి ముత్యాల రెడ్డి ఆధ్వర్యంలో తన అనుచరు గణమంతా భోగాపురం మండలం ముంజేరు లో ఉన్న తన నివాసానికి వెళ్లి గజ మాలలు, బొకేలతో ఎమ్మెల్యే మాధవుని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా లోకం మాధవి నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా కోరారు. పూసపాటి రాక చెందిన జనసేన జిల్లా కార్యవర్గ సభ్యుడు బూర్ల విజయ శంకర్ తన అనుచరులతో కలిసి లోకం మాధవుని కలిసి అభినందనలు తెలిపారు. ఇప్పటికే తెదేపాకోటమే అధికారంలోకి రావాలను కోరుతూ తిరుపతి మొక్కును తీర్చుకుంటూ అధికారంలోకి వచ్చిన తెదేపా కూటమి విజయ దుందుభి సాధించడంతో ఎమ్మెల్యే లోకం మాధవని కలిసి నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కందివలస పంచాయతీకి చెందిన తెదేపా నాయకుడు ముత్యాల వెంకటరమణ తన అనుచర గణంతో కలిసి ఎమ్మెల్యే లోకం మాధవిని కలిసి పుష్పగుచ్ఛాలని అందించారు.

# అరకులోయ చర్చిలో ఫాదర్స్‌డే వేడుకలు



**అరకులోయ, జూన్16 మేజర్‌న్యూస్:** అరకులోయ లూథరన్ చర్చిలో ఫాదర్స్ డే వేడుకలను ఆదివారం నిర్వహించారు. లూథరన్ మిషన్ ఆధ్వర్యంలో ఫాదర్స్ డేను పురస్కరించుకొని చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా లూథరన్ మిషన్ డైరెక్టర్ రెవరెండ్ బి ఈ.సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మానవుని జీవితంలో తండ్రి స్థానం చాలా గొప్పదన్నారు. తల్లితండ్రుల త్యాగాలను ఎన్నటికీ మరువలేనివని ఆయన పేర్కొన్నారు. బిడ్డల ఎదుగుదలకు రేయింబవళ్లు తల్లిదండ్రులు కష్టపడతారని, తమ జీవితంలో తండ్రియే ప్రథమ హీరోనని సంజీవ్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘ పెద్దలు భూపతి లెనిన్ రాజు, ప్రధాని ఆశేరు శాంతిభూషణ్, చొల్ల. అబ్బులు, నారాయణ, కిల్లో. రాజు, ప్రేమ్ కుమార్, పలువురు సభ్యులు, విశ్వాసులు పాల్గొన్నారు.

# రేపు ఎల్ కోట లోని ఎమ్మెల్యే కోళ్ల ఇంటికి విచ్చేస్తున్న జిల్లా మంత్రి

**లక్కవరపుకోట, జూన్ 16, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా నుంచి ఏపీ ప్రభుత్వ కేబినెట్ మినిస్టర్ గా నియమించబడిన గజపతి నగరం ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్ మొదటి సారి నియోజక వర్గం లోని ఎల్ కోట కి వస్తున్నారు సోమవారం ఉదయం ఎల్ కోట వచ్చి ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి నివాసం లో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం అయ్యి అల్పాహార విందులో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం వారు తెలిపారు మంత్రి గా భాద్యతలు చెపట్టి మొదటి సరి మండలానికి వస్తున్న శ్రీనివాస్ కి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు ఆదివారం విజయనగరం లోని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతి రాజు బంగ్లాలో ఎమ్మెల్యే దంపతులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపి నియోజక వర్గానికి రావాలని ఆహ్వానించడం తో మంత్రి సోమవారం వస్తున్నారని సమాచారం.



# పనుకు వలసలో కాలువల్లో చెత్త తొలగింపు



**తెర్లాం, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పణుకు వలస గ్రామంలో కాలువల్లో పేరుకున్న చెత్తను తొలగింపు చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ చందక సత్య నారాయణ పంచాయితి కార్యదర్శి ల అధ్వర్యంలో గత కొంత కాలంగా కాలువలో చెత్త పేరుకు పోవడం వలన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని ముందు జాగ్రత్తలు చర్యలు చేపట్టారు. పేరుకున్న చెత్తను డంపింగ్ యార్డుకు తరలించే కార్య క్రమం నిర్వహించారు. దోమల బారిన పడకుండా పక్కా కాలువల్లో దోమల నివారణ మందు పిచికారి చేయించి క్లోరినేషన్ చేయించారు.

# అచ్చన్న రామన్నకు స్వాగతానికి తరలి రండి

## -మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు రాంప్రసాద్



**సంతబొమ్మాళి, జూన్ 16, మేజర్ న్యూస్:** సిక్కోలు ముద్దుబిడ్డగా తండ్రికి తగ్గ తనయుడిగా అంతర్జా తీయ స్థాయికి శ్రీకాకుళం జిల్లా ప్రతిష్ట తీసుకెళ్లిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సిక్కోలు టైగర్ రైతు బాంధవుడు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు పదవీ ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా సోమవారం నాడు శ్రీకాకుళం జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలికేందుకు తెలుగు దేశం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సంతబొమ్మాళి మాజీ మండల పిఎసిఎస్ అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు తన స్వగ్రామం మర్రిపాడులో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆనాడు కింజరాపు ఎర్రన్నా యుడు శ్రీకాకుళం జిల్లాకు చేసిన సేవలు కొనియాడుతూ తనయుడు రామ్మోహన్ నాయుడు ఈ జిల్లాకు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి జిల్లాను దేశంలో అగ్రగామిగా నిలుపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే రైతు బాంధవుడుగా నిలిచిన కింజరాపు అచ్చం నాయుడు గారికి ఈ ప్రాంత ప్రజల స్థితిగతులు రైతుల బాధల న్నీ తెలుసని అన్నారు. గత ఐదేళ్లగా మర్రిపాడు ప్రాంతానికి చుక్క వంశధార నీరు కూడా అందక రైతులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పద్దారని తెలిపారు ఇకనుండి మా ప్రాంత రైతులు కష్టాలు నెరవేరుతాయి ఆశాభావం రాంప్రసాద్ వ్యక్తం చేశారు.

# జాబ్ మేళాలో డిగ్రీ కళాశాల విద్యార్థులు




**అరకులోయ, జూన్16, మేజర్‌న్యూస్:** విశాఖ మహా నగరంలోని మద్దిలపాలెంలో గల డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఆయన విలేకరులతో ఆదివారం మాట్లాడుతూ కమీషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన జాబ్ మేళాకు రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పదిమంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. తమ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు ఎం.అనితకుమారితోపాటు మరి కొంతమంది అధ్యాపకుల ప్రోత్సాహంతో విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొన్నారని ఆయన చెప్పారు. జాబ్ మేళాలో పాల్గొని ఎంపికైన విద్యార్థుల జాబితాను త్వరలో ప్రకటించనున్నారని, ఈ జాబితా కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ తెలిపారు.

# మొదటి సారిగా సారవకోట మండల విచ్చేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**సారవకోట, జూన్ 16, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం(అడ్డపనస గ్రామం)కు ప్రజా ఆశీర్వదంతో ఉమ్మడి కూటమి శాసన సభ్యులుగా ఎన్నికై మొదటిసరిగా సారవకోట మండలం విచ్చేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పూర్ణ కుభం, మంగళ వాయిజ్యాలుతో, పూలమాలలు,దృశ్యాలువతో ఘనస్వాగతం ఫలికిన సారవకోట మండల తెలుగుదేశం పార్టీ రథసారథి, రాష్ట్ర బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ మరియు సారవకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కత్తిరి వెంకటరమణ ,సాదు కృష్ణ రావు , సురవరపు తిరుపతి రావు , పట్ట ఉమామహేశ్వర్,పొడ్డిని రత్నలనాయుడు ,పిళ్ళా నందకిషోర్ , దువ్వారి జయరాం , చల్ల ఆనంద మామిడి మోహన్ రావు గారు, సిరిపురం అప్పలనాయుడు నిక్కు జనార్దన్ బోర ధనుంజయ్, కొర్ను హేమంత్ గారు, చిన్నాల సింహాచలం, బోర తాతయ్య, కొనారి సింహాచలం, సారవకోట రామారావు , బోర మధు , రొక్కం చిరంజీవి పొదిలాపు వేణు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి



**లక్కవరపుకోట, జూన్ 16, మేజర్‌న్యూస్:**మండలం లోని కల్లేపల్లి గ్రామానికి చెందిన కోన సూర్యనారాయణ (45) ట్రాక్టర్ నడుపుతూజీవనం సాగిస్తున్నాడు ట్రాక్టర్ తో రేగ గ్రామం లో పోలము లో దుక్కు దున్నెందుకు వేల్లి తిరిగి వస్తుండగా ప్రమాద వశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి కాలువలో పడిపోవడం తో ట్రక్టర్ అతని పై వుండి పోవడము తో సూర్యనారాయణ మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది మృతునికి భార్య ఇద్దరు పిల్లలు వున్నారుట్లో ఎంతో సీనియర్ అయినప్పటికీ ఇలా ప్రమాదం లో చనిపోవడం దురదృష్ట కామని రేగ ఎంపీటీసీ గణపతి విచారం వ్యక్తం చేస్తూ వారి కుటంబానికి సానుభూతి తెలియజేసారు విషయం తెలిసిన ఎల్ కోట పోలీస్ లు సంగటన స్థలానికి చేరుకోని దర్యాప్తు చేస్తున్నారు బాడీని పోస్ట్ మార్టం నిమిత్తం ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి మృతుని కుటుంబసభ్యులు బోరున విలపిస్తున్నారు.

# రైతులకు రాయితీ పై వరి విత్తనాల పంపిణ



**మెలియాపుట్టి, జూన్ 16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాయితీ తో వరి విత్తనాలు అందిస్తున్నారని కరజాడ గ్రామ సర్పంచ్ బమ్మిడి పున్నయ్య, ఎంపిటిసి దాసరి రవికుమార్ అన్నారు. ఆదివారం మెలియాపుట్టి మండలం కరజాడ గ్రామంలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమంతు హేమలత, సంతలక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బమ్మిడి భాస్కర రావు, గాతలవలస టిడిపి సీనియర్ నాయకులు గుర్రాల భాస్కర రావ, బిజెపి సీనియర్ నాయకులు నెమలిపురి రవికుమార్, కుమ్మర మురళీధర్, మాజీ వైస్ ప్రెసిడెంట్ ప్రతినిధి దాసరి మురళి వ్యవసాయ సహాయకులు ధరన్ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# మంత్రి 'అచ్చెన్నకి' శుభాకాంక్షలు

**కోటబొమ్మాళి, జూన్ 16, మేజర్‌న్యూస్:** "వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి కురుడు పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు గంగు సుదర్శన రావు (రామయ్యపేట), చింతల సింహాచలం, బోర అప్పారావు (పాకివలస), వీరస్వామి, కామేశ్వరరావు తదితరులు విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఖరీఫ్ సీజన్‌కు రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

## మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్



**కే.కోటపాడు, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ 2024 సంవత్సరానికి గాను కే. కోటపాడు మండలానికి వరి విత్తనాలు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయాధికారి సోమ శేఖర్ స్థానిక విలేకరులకు తెలిపారు. దాదాపు అన్ని గ్రామాలకు వరి విత్తనాలు ముందుగానే తెప్పించామని వచ్చిన విత్తనాలన్నీ లాట్లు వారీగా మొలక శాతం కట్టామని, అన్ని విత్తనాలు కూడా మొలక బాగా వచ్చాయని, గ్రామ ఆర్. బి. కె ల లో ఉన్న వ్యవసాయ సహాయకులు ద్వారా విత్తనాలను రిజిస్ట్రేషన్ చేసి సరఫరా చేస్తామన్నారు. ఇప్పటివరకు మండలానికి ఆర్ జి ఎల్.2537. 233 క్వింటాళ్లు, ఎం టి యు రకం 11 21.4 64, బిపిటి 52 04.174, బిపిటి 32 91.99 క్వింటాళ్లు, అలాగే ఎం టి యు 10 61.43, ఎం టి యు 10 64.50, ఎం టి యు 7029.27, ఎం టి యు 13 18.19 క్వింటాళ్లు, ఎంటీయూ 12 24.3 క్వింటాళ్లు వచ్చాయన్నారు. కావున రైతులందరూ వారికీ కావలసిన రకాలను పొందవచ్చన్నారు . రైతులందరికీ సరిపోయేలా వరి విత్తనాలను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి సంవత్సరం లాగే డి కృషి యాప్ ద్వారా రైతుల బయోమెట్రిక్ తో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులందరూ ఆధార్ కార్డుతో రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సోమశేఖర్ తెలిపారు.

# హామీలు అమలుజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## దండకారణ్య లెబరేషన్ ఆర్గనైజేషన్ (డి యల్ ఓ ) జిల్లా అధ్యక్షులు సవర కుమార్



**కొత్తూరు, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ప్రజల కు ఇచ్చిన హామీల అమలుకు తెలుగుదేశం అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని దండకారణ్య లెబరేషన్ ఆర్గనైజేషన్ ( డి యల్ ఓ ) జిల్లా అధ్యక్షులు సవర కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన రోజున నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట ప్రకారం మెగా డియస్సీ పై మొదటి సంతకం పెట్టారని అన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించే విధంగా లాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు పై రెండో సంతకం చేశారని ఆయనన్నారు అమాయకులై నిరక్ష రాస్యులైన గిరిజనుల భూములు రక్షణ కు లాండ్ టైట్లింగ్ చట్టం రద్దు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఏజన్సీ ప్రాంతాల్లో భూ ఆక్రమణ దారుల నుండి ఈ రద్దు మేలు జరుగుతుందని అన్నారు.గిరిజన ప్రాంతాల్లో ఎటు వెళ్లలేని గిరిజన వృద్దులు సామాజిక పెన్షన్లు పెంపు వలన ఎవరి మీద ఆధార పడకుండా జీవనం సాగించవచ్చునని అన్నారు. ఈ విధం గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే ఐదు హామీలు అమలుకు సంతకాలు చేయడం గమనార్హమన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర రాజధాని లేని అంధ్రప్రదేశ్ కు అమరావతి కి జవసత్వాలు కల్పించి పనులు పునః ప్రారంభించి రాజధాని లేని లోటు తీర్చిందేకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషి కి కుమార్ అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి బాధ్యతలు స్వీకరించిన మొదటి నుండి ముఖ్యమంత్రి విప్లవత్మాక మార్పులు తీసుకొని రావడం పట్లప్రజలు హర్షం ప్రకటిస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రజలు ఆకాంక్షల మేరకు యన్ డి ఏ ప్రభుత్వ పాలన జరుగుతుందని అన్నారు.

# నాదెండ్ల మనోహర్‌కి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులూ ఓబ్బిన



**లక్కవరపుకోట, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఎస్ కోట నియోజక వర్గ జనసేన పార్టీఅధ్యక్షులు అయిన ఓబ్బిన సత్యన్నారాయ ణ ఆదివారం విజయవాడ లో జనసేన పే ఏ సి చైర్మన్ అలాగే రాష్ట్ర మంత్రి గా బాధ్యతలు చేపట్టిన నాదెండ్ల మనోహర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఓ బ్బిన విలేకర్లకు తెలిపారు జనసేన పార్టీ బారి విజయము లో నాదెండ్ల మనోహర్ పాత్ర చెప్పుకోదగ్గదని అన్నారు ఈ సందర్భంగా అయన తో పలు విషయాల పై చర్చినట్లు తెలిపారు.

# ప్రభుత్వానికి గ్రామపంచాయతీ సర్పంచుల పూర్తి మద్దతు

## జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మజ్జి రాంబాబు



**రామభద్రపురం, జూన్ 16, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వానికి సర్పంచులు మద్దతు పూర్తిగా ఉంటుందని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మజ్జి రాంబాబు తెలిపారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందనీ గ్రామపంచాయతీలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేక పోయామని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు ఇటువంటి తరుణంలో అనుబ వంతులైన ముఖ్యమంత్రి రాష్ట్రానికి కావడం ఎంతో అవసరమని ఆయన అన్నారు చంద్రబాబును సారథ్యంలో కొత్త పుంతలు తొక్కి అభివృద్ధి సంక్షేమ పథకాలు సక్రమంగా జరుగుతాయని అన్నారు అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు పంచాయతీరాజ్ శాఖ అప్పగించడం ఎంతో ముహదాహమని అన్నారు ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉన్న నిబద్ధత ఉన్న పవన్ కళ్యాణ్ ను సమస్యలు పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని ఆయన అన్నారు ఇప్పటికైనా పంచాయతీరాజ్ వ్యవస్థ గాడి లో పెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు త్వరలో పంచాయతీరాజ్ వ్యవస్థ సంబంధించి ప్రజా ప్రతినిధి అంతా ముఖ్యమంత్రిని చంద్రబాబు నాయుడునికి ముఖ్యమంత్రి వివరిస్తామని తెలిపారుశుద్ధ్యం తాగునీరు రోడ్లు మౌలిక సౌకర్యాలు కల్పించి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య వైపు అడుగులు వేస్తారని ఆయన తెలిపారు అలాగే అటవీ పర్యావరణ కాలుష్యం పరిరక్షణకు శక్తివంచిన లేకుండా కృషిచేసి గ్రామ పంచాయతీలను కాలుష్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

# రోడ్డుపై పడిన చెట్లను తొలగించండి



**గొలుగొండ, జూన్ 16, మేజర్‌న్యూస్:** శనివారం సాయంత్రం మండలంలోని వీచిన ఈదురుగాలులకు రోడ్లపై పడిన చెట్లు ఇంకా దర్శనమిస్తున్నాయి. కృష్ణదేవిపేట నుంచి కొండగోకిరి వెళ్లే రోడ్డుపై నేలకొరిగిన తాటి చెట్లు ఇంకా అక్కడే ఉంది. అలాగే ఈ ప్రాంతంలో పలు చోట్ల వివిధ చెట్లు రోడ్ల మీదే ఉన్నాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ చెట్లను తొలగించాలని వారు కోరుతున్నారు.

# నాన్నకు ప్రేమతో ఫాదర్స్‌డే వేడుకలు ఘనం

**తెర్లాం, జూన్ 16, మేజర్‌న్యూస్:** నాన్నకు ప్రేమతో ఫాదర్స్‌డే వేడుకలు ఆదివారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కుటుంబానికి అండగా భార్యకు తోడుగా పిల్లలకు నీడగా వ్యవహరించే తండ్రి స్థానంలో ఉన్న ప్రతీ కుటుంబ పెద్ద ఇంటింకే మూలాధార మని పలువురు కొనియాడ విశేషం పిల్లలు తండ్రికి శుభా కాంక్షలు అందజేసి వారి అంభూతిని పంచుకోవడం మరో విశేషం కొన్ని చోట్ల పిల్లలు తమ తండ్రికి స్వీట్లు కేకులు తినిపించి మధురాను భూతి పొందారు. కొంత మంది వేరే దేశ విదేశాల లో ఉన్న తన తండ్రికి వీడియో లాద్వారా శుభా కాంక్షలు అందజేశారు.

# రేగ గ్రామంలో వైభవంగా పశువుల పండగ

లక్కవరపుకోట, జూన్ 16, **మేజర్‌న్యూస్:** మండలం లోని రేగ గ్రామం లో ఆదివారం గ్రామ సర్పంచ్ నీలకంఠం ఎంపీటీసీ బొడ్డు గణపతి ఇతర గ్రామ పెద్దల అద్వర్యము లో గ్రామ దేవత పసలమ్మ (పశువుల)పండగను వైభవంగా నిర్వహించారు పాడి పశువులకు ప్రతీక గా వాటికి రక్షణ గా నిలబడి పాడి (పాలు వ్యవసాయం )సమృద్ధిగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుతూ పసువులను పూజించారు అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు తీసుకున్నారు ఈ సందర్భంగా గ్రామం లో సంబరాన్ని నిర్వహించగా మహిళలు పెద్దలు పిల్లలు అందరూ పాల్గొని సందడి చేసారు.

# రంగురాళ్ల తవ్వకాల ప్రాంతాన్ని సందర్శించిన ఎస్సై



**గొలుగొండ, జూన్ 16, మేజర్‌న్యూస్** ఎవరైనా రంగురాళ్ల తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని గొలుగొండ ఎస్సై బీ.కఠష్ణారావు హెచ్చరించారు. ఆరిలోవ రిజర్వ్ ఫారెస్ట్‌లో రంగురాళ్ల తవ్వకాలు జరిగాయన్న విషయంపై ఆదివారం ఉదయం ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రంగురాళ్ల తవ్వకాలపై పటిష్ట నిఘా ఉంచామన్నారు. తవ్వకాలు చేపడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

**-గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు**
**-అధికసంఖ్యలో పాల్గొన్న పాఠకులు**



**గరుగుబిల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాలు మేరకు ఆదివారం చదవడంమాకిష్టం కార్యక్రమంను నిర్వహించారు. పద్యం లు, గద్యంలు మరియు క్రీడా పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈసందర్భ ంగా శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూద నరావు మాట్లాడుతూ గ్రంధా లయాల్లో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే పలురకాల పుస్తకాలను సిద్ధం చేశామని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయో గపడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథా లయములో జిల్లా గ్రంధాల య సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థులకు చ దువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింద న్నా రు. ప్రస్తుతం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు తెలిపారు. ఈకార్య క్రమంలో పాఠకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు

**పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస/మందస, జూన్ 16, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ జరుపుకోనున్న ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపిన పలాస తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గౌతు శిరీష ముస్లిం సోదరులు ప్రశాంతంగా పండగ వాతావరణం లో జరుపుకోవాలని కోరారు ప్రతి ఒక్క సోదరులకి శుభాకాంక్షలు తెలిపారు.

## హెూం మంత్రి అనితకు జనసైనికులు శుభాకాంక్షలు

**అచ్చుతాపురం, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండలంలో మెసయ్యపేట గ్రామానికి చెందిన జనసేన అనకాపల్లి జనసేన పార్టీ పార్లమెంటు కమిటీ ఎగ్జిక్యూటివ్ బాడీ నెంబర్ కట్టెంపూడి సతీష్ హెూం మినిస్టర్ గా ప్రమాణ స్వీకారం చేసి నిన్న పాయకరావుపేటలో అడుగు పెట్టిన అనితను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వినీల్, దువ్వాడ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ జగదీశ్వరిని సన్మానించిన ఎంఈఓలు

**-శుభాకాంక్షలు తెలిపిన చిన తిరుపతిరావు, నాగభూషణరావు తదితరులు**
**-ఎమ్మెల్యే జగదీశ్వరికి శాలువ కప్పి సన్మానించిన ఎంఈఓలు**



**గరుగుబిల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజకవర్గంశాసనసభ్యులు తోయక జగదీశ్వరిని నియోజకవర్గ పరిధిలోని అయిదు మండలాలకు చెందిన (1) మరియు (2)విద్యాశాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈమేరకు నియోజకవర్గం పరిధిలోని గరుగుబిల్లి , కొమరాడ, కురుపాం, జియమ్మవలస, గుమ్మలక్ష్మీపురం, మండలాలకు చెందిన మండల విద్యాశాఖ అధికారులు నగిరెడ్డి నాగభూషణరావు, గులిపల్లి చినతిరుపతిరావు, జామి నారాయణస్వామి, దనుకొం డ గౌరునాయుడు, తదితరులు ఎమ్మెల్యే జగదీశ్వరిని మర్యాద పూర్వకంగా కలిశారు. అదే విధంగా ఎమ్మెల్యే జగదీశ్వరికి పుష్ప గుచ్చాలు అందజేసిన అనంతరం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

## పలాస ఎమ్మెల్యేకు కలిసిన గిరిజన ఐక్యవేదిక సభ్యులు



**పలాస/మందస, జూన్ 16, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాకుళం జిల్లా గిరిజన ఐక వేదిక సభ్యులు సభ్యులు మాట్లాడుతూ మీ నాన్నగారు మంత్రిగా ఎమ్మెల్యేగా పరిపాలించినప్పుడు పలాస నియోజకవర్గం అభివృద్ధి బాటలు నడిచిందని ఇప్పుడు మీ పరిపాలనలో నియోజకవర్గ అభివృద్ధి చెందాలని అన్నారు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యేకు కలిసిన దేశం పార్టీ సభ్యులు



**పలాస/మందస, జూన్ 16, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు బెందాలం అశోక్‌కి దువ్వాడ శ్రీకాంత్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు

# ఆకాశానందుతున్న కూరగాయలు ధరలు

**సామాన్యులకు పట్ట పగలు చుక్కలు**



**పలాస/మందస, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఆకాశానందుతున్న కూరగాయలు, ధరలు సామాన్యులకు సహజంగా వేసవి రాగానే కూరగాయల ధరలు పెరుగుతాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే ధరలు కాస్త తగ్గుతాయి. కానీ 2024 సంవత్సరం అందుకు భిన్నంగా ఎండాకాలం ధరలు నామమాత్రంగా పెరిగి, వర్షాకాలం మొదట్లో ధరలు అమాంతం చుక్కలను తాకుతున్నాయి. ఉల్లిపాయల నుంచి కూరగాయల వరకు అన్ని ధరలు పెరగడంతో సామాన్యుల పరిస్థితి దారుణంగా తయారయింది. ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అంటూ సామాన్యులు కూరగాయలను, ఉల్లిపాయలను కొనాలంటే లబోదిబోమంటున్నారు.ప్రస్తుతం దాదాపు అన్ని కూరగాయల ధరలు కిలో 60/80 రూపాయల వరకు పలుకుతున్నాయి. 15 రోజుల వ్యవధి లోనే ఉల్లిపాయలు, టమాట సహ అన్ని కూరగాయల ధరలు 60 శాతం వరకు పెరిగాయి. డిమాండ్ కు తగ్గట్టు ఉత్పత్తి లేకపోవడంతో ధరలు పెరుగుతున్నట్టుగా తెలుస్తుంది మూడో వారంలో 20 రూపాయలు పలికిన ఉల్లిపాయల ధరలు, కిలో ప్రస్తుతం 50 రూపాయలకు చేరింది. టమాటా ధర కూడా ప్రస్తుతం కిలో 70 రూపాయలకు పైనే పలుకుతుంది. ఇక క్యారెట్, వంకాయలు, బీన్స్, బీరకాయలతో పాటు ఆకుకూరల ధరలు కూడా అమాంతం పెరిగాయి. అయితే ప్రస్తుతం 19.54 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్న పరిస్థితి ఉంది. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తి లేకపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు చేసుకోవాల్సి రావడం కారణంగా కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలలో బాగా పెరిగిన కూరగాయల ధరలు, కూరగాయలు కొనాలంటే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ప్రస్తుతం నిత్యవసర వస్తువుల ధరలతో పాటు, కూరగాయల పైన కూడా పడుతున్న ధరాఘాతం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటే బాగుంటుందన్న అభిప్రాయం సామాన్యుల నుండి వ్యక్తం అవుతుంది.

# తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో మొదలైన తోటపల్లి కాల్వల లైనింగ్ పనులు

**మరలా చంద్రబాబుతో నే పూర్తి కావా!ఆయకట్టు రైతులు ఆశాభావం**

**వంగర, జూన్ 16, మేజర్‌న్యూస్:** తోటపల్లి కుడి, ఎడమ కాల్వల లైనింగ్ పనులు గతంలోతెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మొదలు పెట్టారని, ఇపుడు ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టినందున ఆయన హయాంలోనే తోటపల్లి కాల్వ లైనింగ్ పనులుపూర్తవుతా యని తోటపల్లి కాల్వల ఆయకట్టు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 2018-19లోరూ.193.కోట్లు మంజూరు చేసి, తదుపరి పనులు మొదలు పెట్టారు.అప్పట్లో తోటపల్లి కుడి, ఎడమ కాల్వల లైనింగ్ పనులు కొంతవరకూ పూర్తయిన విషయం తెలిసిందే. అనంతరం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతను అప్పటివరకూచేసినటు వంటి కుడి, ఎడమ ప్రధాన కాల్వల లైనింగ్ పనులకు కొన్నేళ్ళు వరకూ బిల్లులు చెల్లించని కారణంగా పనులు నిలిచిపోయాయి. పాలకొండ,రాజాం అధికార వైసీపీ శాసన సభ్యులు ఈ సమస్యను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసు కెళ్లటంతో అప్పటివరకూ అయినటువంటి పనులకు బిల్లుచెల్లింపులు చేపట్టటంతో, కాంట్రాక్టర్ లైనింగ్ తదితర పనులు మొదలు పెట్టారు.గత సంవత్సర కాలంగా బిల్లులు చెల్లించని కారణంగా ఏడాది కాలంగా కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారు.బిల్లులు చెల్లించక పోవటం తో తోటపల్లి కుడి, ఎడమ ప్రధాన కాల్వ పనులు అర్ధంతరంగానే ఎక్కడి పనులు అక్కడే నిలపివేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్ నేరుగా తెలియ జేసి పనులును వదిలి వేశారు.కాంట్రాక్టర్ కోట్లాది రూపాయలతో, తోట పల్లి కుడి, ఎడమకాల్వల లైనింగ్, బ్రిడ్జి లు తదితర పూర్తిచేసిన పనులకు సంవత్సర కాలంగా బిల్లులు చెల్లించక పోవటం వల్ల గతజూలై నెలలోనే కాంట్రాక్టర్ పనులను నిలుపుచేశారు. పనులు ముందుకుసాగక పోవటంతో ముఖ్యంగా కుడి, ఎడమ ప్రధాన కాల్వల లైనింగ్ పనులు కొంత వరకూ చేసి పనులు నిలిపివేయటం జరిగింది. 2018-19 సంవత్సరం లో నాటి టీడీపీ ప్రభుత్వహయాంలో రూ. 193 కోట్ల అంచనా వ్యయంతో పనులు మొదలయ్యాయి.ఇందులో తోటపల్లికుడి ప్రధాన కాల్వపనులు కోసం రూ. 30,60,54,177 కోట్ల (ముప్పై కోట్ల అరవై లక్షల యాభై నాలుగు వేల నూట డెబ్బై ఏడు రూపాయలు) తో పనులు ప్రారంబించారు. ఇందులో కుడిప్రదాన కాల్వ మట్టి పనికి రూ.4.37 కోట్ల పైచిలుక రూపాయలు, కుడి ప్రధాన కాల్వ లైనింగ్ పనులకు పూర్తికి రూ.10.57 కోట్ల పైచిలుక నిధులు పనులు మొదలయ్యాయి. అంతే కాకుండా కుడి ప్రదాన కాల్వ నందలు కట్టడాలకు రూ. 10.58 కోట్లు,వంగర, గరుగుబిల్లి మండలాల్లో గల బ్రాంచ్ కాల్వల ఎర్త్వర్క్ కోసం రూ.1కోటితో, బ్రాంచ్ కాల్వల సిసీ కాంక్రీటు లైనింగ్ పనుల కోసం రూ. 4.06కోట్ల పైచిలుక అంచనాలుతో అప్పట్లో పనులుమొదలు పెట్టారు. ఇందులో ఒక్క కుడి ప్రధాన కాల్వ లైనింగ్ పనులు ఇప్పటివరకూ 9.37కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తికాగ, ఇంకనూ 8.3 కిలో మీటర్ల మట్టి పని, లైనింగ్ పనులు పూర్తి చేయవలసి ఉందని సంబంధిత అధికారులు తెలిపారు. ఇవి పూర్తి చేసిన అనంతరం బ్రాంచ్ కాల్వలు పనులు మొదలు పెట్టవలసి ఉంటుంది. కుడి ప్రధాన కాల్వ వల్లమన్యం పార్వతీ పురం జిల్లా గరుగుబిల్లి, వంగర మండలాల్లో గల సుమారుగా (8) ఎనిమిది వేల పై చిలుక ఎకరాలకు సాగు నీరు అందుతుంది. తోటపల్లి ఎడమ ప్రధాన కాల్వ లైనింగ్,బ్రిడ్జి మట్టి పనులు తదితర పనులకురూ.162.40 కోట్లతో పనులు మొదలు పెట్టారు.ఇంతవరకూఎడమ ప్రధాన కాల్వ లైనింగ్ పనులు 17.53కిలో మీటర్ల లో లైనింగ్,తదితర పనులు పూర్తికాగా, ఇంకనూ 20 కిలో మీటర్లలో ఎడమ ప్రధాన కాల్వలైనింగ్, తదితర పనులు చేపట్టవలసిఉంది. అంతే కాకుండా బ్రాంచ్ కాల్వల పనులు మొదలు కావలసి ఉంది.

తోటపల్లి కుడి, ఎడమ కాంక్రీటు లైనింగ్ పనులు మొదలై నేటికి ఆరేళ్లు దాటుతున్నప్పటకీ ఇంతవరకూ పనులు పూర్తి కాలేదు. చేసిన పనులకు సకాలంలో కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించక పోవటం వల్లనే తోటపల్లి కుడి, ఎడమ కాల్వల లైనింగ్ పనులు నిలిచిపోయాయి. గతఏడాదికాలంగా చేసినటు వంటి పనులకు సుమారుగా రూ. 18 కోట్ల వరకూ బిల్లులు చెల్లించ నందు వల్లనే ఏడాదికాలంగా తోటపల్లి పనులు ముందుకు సాగలేదన్న విమర్శలు ఇంతవరకూ వినిపిస్తు వచ్చాయి. నాడు తెలుగు దేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు హయాంలో మంజూరై, మరలా ఇపుడు టీడీపీకూటమి ప్రభుత్వం అధికారం చేపట్టటం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టి నందున ఆయకట్టు రైతుల్లో ఆశలు మొదలయ్యాయి. ఈ ప్రాంత అధికార పార్టీ నాయకులు కళావెంకటరావు, పాలకొండఎం ఎల్ ఎ నిమ్మక జయకృష్ణ, రాజాం, తదితర శాసనసభ్యులు సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసు కెల్లి తోటపల్లి కుడి ఎడమ కాల్వలలైనింగ్ పనులుపూర్తి చేస్తారని రైతులు ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులు పూర్తయితే ఈ రెండు మండలాలు రైతులు కల నెరవేరునట్లేని చెప్పొచ్చు. మరి ఏమవుతుందో వేచి చూడాలి మరి.

# సెప్టెంబర్ 21 లోపు అన్నా క్యాంటీన్‌లు ప్రారంభం హామీలు అమలులో కొత్త ప్రభుత్వం



**వంగర, జూన్ 16, మేజర్‌న్యూస్:** పేదోడికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో మరలా అన్నా క్యాంటీన్‌లను ప్రారంభించనున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం వరసగా ఎన్నికల హామీలను అమలు పరుస్తూ వెళుతుంది. చంద్రబాబు సెప్టెంబర్ 21లోపు అన్నా క్యాంటినులు సెప్టెంబర్ 21 లోపు క్యాంటీన్‌లు ప్రారంభం కానున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. మళ్లీ ఐదు రూపాయలకే భోజనం పెట్టనున్నారు. సీఎం ఆదేశాలతో అన్న క్యాంటీన్లు తెరిచేందుకు అధికారుల చర్యలుతీసుకొంటున్నారు. గత టీడీపీ పాలనలో నిత్యం లక్షలాది మంది అన్నా క్యాంటీన్లలో భోజనం చేసేవారు.ఇపుడు రోజుకు సుమారుగా 2.50 మంది వరకూ అన్నాక్యాంటిన్‌లో భోజనాలు ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత అధికారుల సమాచారం. ఒక్కో పూటకు రూ.5 చొప్పున అల్పాహారంతో పాటు మధ్యాహ్నం, రాత్రి భోజనం అందించనున్నారు. పేదోడికి పట్టెడన్నం పెట్టాలని ఏపీలో ఓపెన్ చేయాలన్న నిర్ణయం తీసుకోవటం తోసర్వత్రా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్‌లను ఏపీలో వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసివేసి నిరుపేదలకు పట్టెడు అన్నం కూడా దొరకని పరిస్థితి తీసుకువచ్చిందని అనేకమార్లు తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడిన విషయం తెలిసిందే. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే క్యాంటిన్లు తిరిగి ఓపెన్ చేస్తామని టీడీపీ ప్రకటించింది. ఆ దిశగా తొలి అడుగు పడింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ డీ ఏ కూటమి అధికారంలోకి వచ్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను తలకిందలు చేస్తూ బంపర్ విక్టరీ నమోదు చేసింది. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గానూ.. 164 స్థానాల్లో గెలిచి ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. కాగా గతంలో టీడీపీ ప్రవేశపెట్టిన పలు కార్యక్రమాలను వైసీపీ సర్కార్ 2019లో అధికారంలోకి రాగానే పక్కకు పెట్టింది. వాటిని తిరిగి కంటిన్యూ చేస్తానని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబునాయుడు ఆదిశగా అడుగులు ముందుకు వేస్తున్నారు. అందులోప్రధానమైనది అన్న క్యాంటీన్. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు పట్టెడు అన్నం పెట్టే ఉద్దేశంతో అప్పట్లో టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ప్రారంభించింది. 5 రూపాయిలకే పేదలకు, నాణ్యమైన, రుచికరమైన భోజానాన్ని అందించింది. 5 ఏళ్ల పాటు ఈ కార్యక్రమం నిరాటంకంగా సాగింది. అయితే వైసీపీ అధికారంలోకి రాగానే ఈ కార్యక్రమాన్ని పక్కనపెట్టింది. ఇప్పుడు మళ్లీ టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో. మళ్లీ అన్న క్యాంటీన్లు తెరుచుకోనున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెంటనే ఇచ్చిన హామీల మేరకు ఐదు కీలక ఫైళ్లపై సంతకాలు చేశారు.ఇందులో అన్నా క్యాంటీన్ ఒకటి. నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీ, రైతుల కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛనుదారుల కోసం మూడు వేల రూపాయల నుంచి నాలుగు వేలరూపాయలకు పెంచే, పేదల కోసం అన్నా కాంటిన్లు, నైపుణ్య శిక్షణ కోసం స్కిల్ సెన్సెస్ ఫైళ్లపై సంతకాలు చేశారు. ఇలా అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా వరసగా హామీలను అమలు చేస్తూ వెళుతున్న చంద్రబాబు మరో హామీపై కూడా దృష్టి పెట్టారు.మహిళల కోసం ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే హామీని కూడా త్వరలో అమలు పర్చనున్నారని అధికార పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు నాయుడు మహిళలను ఆకట్టుకునేందుకు అనేక హామీలు ఇచ్చారు. తల్లికి వందనం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు పదిహేను వందల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. దీంతో పాటు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని కూడా చంద్రబాబు హామీ ఇచ్చారు.

ఇంట్లో వినియోగించే గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పేద మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీంతో చంద్రబాబు మహిళలను ఆకట్టుకునేందుకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇస్తామని సూపర్ సిక్స్ లో ప్రకటించారు. మహిళలు ఎక్కువగా ఈ హామీకి అట్రాక్ట్ అయి అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టడమే కాకుండా గంటల తరబడి వేచి ఉండి కూటమి అభ్యర్థుల విజయానికి కారణంలో ఒకటి ఉచిత గ్యాస్ సిలిండర్ అన్న అభిప్రాయం ఉంది.అందుకే చంద్రబాబు ఈ హామీని అమలు చేయాలని నిర్ణయించారు. ఒక కుటుంబానికి వాడే సిలిండర్ రెండు నుంచి మూడు నెలలు వస్తుంది. అంటే ఏడాదికి మూడు సిలిండర్లు అంటే దాదాపు తొమ్మిది నెలలు ఉచితంగా మహిళలు గ్యాస్ సిలిండర్లు పొందే అవకాశముంది. గ్యాస్ సిలిండర్ ధర దాదాపు 900 రూపాయలలోపు ఉండటంతో ఫ్రీగా ఇచ్చేందుకు చంద్రబాబు రెడీ అవుతున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు వెళ్లినట్లు తెలిసింది. జులై నెల మొదటి వారం నుంచి ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రిచంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. అందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందించాలని కూడా అధికారులను చంద్రబాబు ఆదేశించినట్లు తెలిసింది. ఒక్క సిలిండర్ కాబట్టి పెద్దగా ఆర్థిక భారం కూడా ప్రభుత్వంపై జులైలో పడే అవకాశం లేకపోవడంతో ఈ హామీని అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది.

# సీఎం దృష్టికి పర్యాటక ఉద్యోగుల సమస్యలు



**అరకులోయ, జూన్16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి పర్యాటకశాఖ గిరిజన ఉద్యోగులు, కార్మికుల సమస్యలు తీసుకువెళ్తామని మాజీ మంత్రి, అరకులోయ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి కిడారి.శ్రావణ్ కుమార్ తెలిపారు. స్థానిక టూరిజం హరిత హిల్ రిసార్ట్స్ వద్ద పర్యాటకశాఖ గిరిజన ఉద్యోగ,కార్మికుల సమస్యలను ఆయన ఆదివారం అడిగి తెలుసుకున్నారు. దీనికి ముందు పర్యాటకాభివృద్ధి సంస్థ యూనిట్లలో దశాబ్దాల తరబడి పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరిం చేందుకు తమ వంతు కృషి చేయాలని కోరుతూ ఉద్యోగులు, కార్మికులు మాజీ మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పర్యాటకశాఖ ఉద్యోగ, కార్మికులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానన్నారు. జగన్ ప్రభుత్వ పాలనలో టూరిజం ఉద్యోగ,కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడం విచారకరమని ఆయన చెప్పారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో పర్యాటక రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని, అదేవిధంగా టూరిజం ఉద్యోగులు, కార్మికుల సమస్యలు సైతం పరిష్కారానికి నోచుకుంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పర్యాటక ఉద్యోగ,కార్మికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎంపీ. సీఎం రమేష్‌ను కలిసిన మాజీ సైనికులు



**అచ్చుతాపురం, జూన్ 16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సైనిక్ సెల్ కో కన్వీనర్ అగ్గాల హనుమంతరావు ఆధ్వర్యంలో ఆదివారం అనకాపల్లి బీజేపీ ఎంపి సి ఎం రమేష్ ని కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. అనకాపల్లి మాజీ సైనికులు ఉపాధ్యక్షులు నారిపల్లి సత్యారావు, కొసధికారి ఎస్ వరప్రసాద్ తొ పాటు కలిసి ఎం పి ని కలిసి మాజీసైనికులు కొరకు గతం లో ఇప్పటి సి ఎం నారా చంద్రబాబు నాయుడు ని , ఐ టి మినిస్టర్ లోకేష్ ని కలిసి మాజీ సైనికులు కార్పొరేషన్ కోసం రిప్రెసెంట్ ఇవ్వడం జరిగిందని, దానిమీద ఇప్పటి కూటమి ప్రభుత్వం తొందరగా అడుగులు వేయాలని ఎం పి సిఎం రమేష్ కి చెప్పడం జరిగింది సానుకూలంగా స్పందించారు. అలాగే హెూమ్ మినిస్టర్ వంగల పూడి అనితని కూడా అనకాపల్లిలో కలవడం జరిగింది.

## దళాయివలసలో విజయవంతమైన ఉచిత వైద్యశిబిరం

**- తనిఖీలు నిర్వహించిన డాక్టర్ మరడాన చాందిని తదితరులు**
**- ధన్వంతరి హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహణ**



**గరుగుబిల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దళాయి వలస గ్రామంలో ఆదివారం పార్వతీపురం ధన్వంతరి హాస్పిటల్ మరియు పాదాలజి ల్యాబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈమేరకు దలాయివలస గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ధన్వంతరి హాస్పిటల్ కు చెందిన స్త్రీల వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ మరడాన చాందిని, షుగర్ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ బోను రవిచంద్ర, శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ గొల్లు రమేష్ లు వైద్య సహాయం నిమిత్తం వచ్చిన వారికి తనిఖీలు నిర్వ హించారు. ఈవైద్యశిబిరంలో గ్రామ స్తులు అధిక సంఖ్యలో పాల్గొని తనిఖీలు నిర్వహించుకున్నారు. అదేవిధంగా ఈవైద్య శిబిరం లో ఉచిత రక్తపరీక్షలు నిర్వహించడం తోపాటు మందులను అందజేశా రు. ఈకార్యక్రమంలో మరడాన తిరుపతి రావు, గ్రామస్తులు సీర నారాయణ రావు, గులిపల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారిగా జిల్లాకు వస్తున్న మంత్రిలు



**పలాస/మందస, జూన్ 16, మేజర్‌న్యూస్:** ప్రమాణస్వీకారం చేసి తొలిసారిగా శ్రీకాకుళం జిల్లాకు విచ్చేస్తున్న శుభ సందర్బంగా వారికి ఘనస్వాగతం పలకాలని పలాస నియోజకవర్గ శాసన సభ్యులు గౌతు శిరీష పిలుపునిచ్చారు రాజకీయాల్లో చెరగని ముద్రవేసి, జిల్లా ఖ్యాతిని గల్లీ నుంచి ఢిల్లీ స్థాయికి తీసుకువెళ్లిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా కూటమి విజయానికి కీలక పాత్ర పోషించి, లిరాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రిగా నియమితులైన కింజరాపు అచ్చెనాయుడు జిల్లాకు తొలిసారి విచ్చేస్తున్న శుభ సందర్బంగా ఎన్టీఆర్ ఎం హెచ్ స్కూల్ మైదానానిలో ఆత్మీయ అభినందన కార్యక్రమం జరుగుతుంది. ఈ స్వాగత కార్యక్ర మానికి పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పిలుపునిచ్చారు

## గిరిజన మంత్రికి టిడిపి నేతల శుభాకాంక్షలు



**అరకులోయ, జూన్16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర గిరిజన సంక్షేమ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణికి అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఆమెను ఈ ప్రాంతం టిడిపి నాయకులు పెట్టెలి.దాసుబాబు, శెట్టి. బాబురావు, మహాదేవ్ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్బంగా మంత్రి దృష్టికి గిరిజన సమస్యలను దాసుబాబు, బాబురావు తీసు కువెళ్లారు. గిరిజన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కిల్లో.నాగరాజు, దామోదర్, పాడి చందు, సిరిగాం సోమ, స్వామి, త్రినాధ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత

**రామభద్రపురం, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద గంజాయితో సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కృష్ణా జిల్లా నాగాయలంకకు చెందిన పెనమల పూర్ణ కిషోర్, విజయవాడ సిటీ రామ వరప్పాడుకు చెందిన చీపురుపల్లి ప్రేమ్ కుమార్ లు పోలీసులను చూసి పారి పోవడానికి ప్రయత్నం చేయగా వెంబడించి వారిని సోదా చెయ్యగా వారి వద్ద 1.2 కిలోల గంజాయి పట్టు బడిందన్నారు.దీని విలువ సుమారు రూ. 3వేలు ఉంటుందన్నారు. దీనిని వారు ఒడిశా రాష్ట్రం కోరాపుట్ పరిసర ప్రాంతాలలో కొనుగోలు చేసి విజయవాడ తీసుకు వెళుతున్నట్లు తెలిపారన్నారు. ఉప తహసీల్దార్,మరో మధ్యవర్తి సమక్షంలో వాంగ్మూలం రికార్డు చేసి గంజాయిని సీజ్ చేసి ముద్దయి లపై కేసు నమోదు చేసి, బొబ్బిలి రూరల్ సీఐ తిరుమల రావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.